VISALAANDHRA, VIJAYAWADA - 4. Phone 376 * * * Regd No. H-203

విశాలాంధ్ర

సంపుటి 14 సంచిక 236] విజయవాడ • 13-11-1964 శుక్రవారం [6 పేజీలు 8 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు 31 00	రు 34 00
ఆరు మాసాలు	15 50	17 00
మూడు మాసాలు	7 75	8 50
ఒక మాసం	2 65	2 90

సరు 1134

వివాహాది శుభకార్యములకు మరియు పట్టుచీరలకు
మెహర్ క్లాత్ షాప్
వా॥ మాదేటి రామమోహనరావు & కం॥

ప్రభుత్వ ఆహారవిధానాన్ని ఖండిస్తూ కేరళలో 16 వ తేదీన సార్వత్రిక సమ్మె

ఎఐటియుసి, యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసులపిలుపు

దాన్యం రవాణాను ఆటంకపరచవద్దని ప్రజలకు రాజకీయపార్టీల సంయుక్త విజ్ఞప్తి

తిరువనంతపురం నవంబరు 11

రాష్ట్రప్రభుత్వ ఆహార విధానానికి నిరసనగా నవంబరు 16 వ తేదీన రాష్ట్రమంతటా ఒకరోజు నిరసన సమ్మె జరపవలసిందిగా కార్మికవర్గానికి ఎ ఐ టి యు సి, యునైటెడ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ రాష్ట్ర శాఖలు యీ రోజు పిలుపిచ్చాయి

ఈరోజు క్విలన్ జిల్లా అంతటా వివిధ తాలూకా కేంద్రాలలో ఆహార ప్రదర్శనలు జరిగాయి

కడుంగల్లి తాలూకా కేంద్రంలో, తహసీలు కార్యాలయంముందు 112 మంది గ్రామ పంచాయతీల అధ్యక్షులు నిరాహారవ్రతం జరిపారు. 700 మంది కార్మికులు ఒక ప్రదర్శన జరిపారు.

ఆదూరు తాలూకా కేంద్రంలో తోటల కార్మికులు మరి ఒక ప్రదర్శన జరిపారు.

వాత్సావురం పంచాయతీసభ్యులు 5 మంది దేవికుళం కార్యాలయం ముందు నిరాహారదీక్ష జరిపారు పున్నలూరు తాలూకా ఆఫీసు ముందు బైఠాయింపు సత్యాగ్రహం జరిగింది

గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఉదయత్రాలకు రోజుకు 12 ఔన్సులచొప్పున బియ్యం రేషన్‌ఇవ్వాలని వారు డిమాండు చేస్తున్నారు.

అలెప్పిలో ప్రజలచే ధాన్యం స్వాధీనం

అలెప్పీసమీపంలో సముద్రపాయలో ఒక బస్సు పడవలో తరలించబడుతున్న 300 పౌరాల బియ్యాన్ని ప్రజలు స్వాధీనం చేసుకున్నారు

పోలీసులు ఐ పి సి 395 నిబంధన క్రింద ఒక బండిపోలీసుకేసు రిజిస్టరుచేశారు.

కొట్టాయమ్ జిలాలోని ప్రాథమిక పాఠశాలలు, వృత్తి విద్య కళాశాలలు మినహా అన్ని విద్యాయాలను రేపటినుండి వారం రోజులవరకు మూసివేయవలసిందిగా రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది ఈ విద్యాలయాలు నవంబరు 18 న తిరిగి తెరుస్తారు.

పరిస్థితి చేయిజారి పోయే ప్రమాదం

శ్రీ గోవిందన్‌నాయర్ హెచ్చరిక

కాలికట్ నవంబరు 11

ప్రభుత్వం వెంటనే కదిలి గట్టి చర్యలు తీసుకుంటే తప్ప, కేరళ రాష్ట్రంలో ఆహారపరిస్థితి చేయిదాటి పోయే ప్రమాదంవుంది ఈ గడ్డు పరిస్థితి నుండి 'బ్రతికి బయటపడ్డం ఎలా అనే దేనమస్యగావుంది, అంటూ పార్లమెంటు సభ్యుడు, భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శి వర్గ సభ్యులు అయిన శ్రీ యం యస్. గోవిందన్‌నాయర్ నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు

ఆహార పరిస్థితి విషయంలో ప్రభుత్వం దివాళాకోరుతనం బట్టబయలైంది. పాల్ఘాట్ వంటి మిగులు జిల్లాలో సైతం, పరిస్థితి మిగతా రాష్ట్రంవలె విషమంగానే వుంది.

ఇది మానవుడు సృష్టించిన కరువు బియ్యం వ్యాపారాన్ని గుత్తకొనివున్న వరాలు యీ పరిస్థితిని వినియోగించుకుంటూ వినతీతమైన లాభం చేకూర్చుకుంటున్నవి.

ఈ దుస్థితి నుండి బైట పడాలంటే ఒకే ఒక మార్గం వుంది. బియ్యం టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి వచ్చే కొద్ది రోజుల పాటు న్యాయశాఖ పోలీసుశాఖ మరో పని యేదీ పెట్టుకోకుండా ఆహార సమస్యపైనే కేంద్రీకరించి పని చేయాలి అని ఆయన అన్నాడు

రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుని ప్రకటన

ఎర్నాకులం నవంబరు 11

కేరళ ఆహార సమస్యను అత్యవసర పరిస్థితి ప్రాతిపదికపై పరిష్కరించడానికిపూనుకోవాలి లేకపోతే రాష్ట్రంలో ప్రజాజీవనం దుర్భరం అయిపోతుంది అంటూ కేరళప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సి అబ్రహాం యీరోజు ఒక పత్రికా ప్రకటన చేశారు.

గుంటూరు ఎ ఐ సి సి సమావేశానికి వెళ్ళిన కేరళ ప్రతినిధులు యీ విషయం ప్రధానికి, హోంమంత్రికి ఆహారమంత్రికి నివేదించారు. మిగులు రాష్ట్రాలనుండి బియ్యం దిగుమతులు చేయిస్తామని వారు హామీ యిచ్చారు.

రాష్ట్రమంతటా కాడ్డుల పద్ధతిపై ఆహార సంపత్తి జరగాలి తగినంత బియ్యం గోధుమ అందుబాటులో వుండాలి

అయితే రాష్ట్ర ప్రజలు ప్రశాంత చిత్తులై వుండాలి క్రమశిక్షణతో మెలగాలి సంఘ వ్యతిరేక శక్తుల కవ్వింపులకు లోనుకారాదు అంటూ ఆయన తన ప్రకటనలో హెచ్చరించారు.

కేరళ ప్రజలకు రాజకీయ పార్టీల సంయుక్త విజ్ఞప్తి

తిరువనంతపురం, నవంబరు 11

కేరళలో ఆహార ధాన్యాల రవాణాకు ప్రజలు ఆటంకం కల్పించకూడదని. అలా ఆటంకపర్చితే ఆహార పదార్థాల సక్రమపంపిణీ సాధ్యం కాదనీ విజ్ఞప్తి చేస్తూ కాంగ్రెసు కమ్యూనిస్టు సంయుక్త సోషలిస్టు పార్టీ రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ నాయకులు నేడిక్కడ సంయుక్త ప్రకటన జారీ చేశారు.

రాష్ట్రంలో ఏర్పడిన కాటక పరిస్థితికి తీవ్రమైన నిరసనను ప్రజలు వ్యక్తంచేయడం సహజమేనని, అయితే ఆహార ధాన్యాల రవాణాకు ఆటంకం కలిస్తే రేషన్ షాపుల ద్వారా అన్ని ప్రాంతాలలోని ప్రజలకు ఆహార పదార్థాలను సరఫరాచేయడం సాధ్యంకాదని ఆ ప్రకటనలో వివరించారు

ఈ ప్రకటనపై కాంగ్రెసు తరపున మాజీ మంత్రి శ్రీ దామోదరమీనన్, హరిహరన్ నటరాజపిళ్ళై కమ్యూనిస్టుపార్టీ తరపున శ్రీయుతులు అచ్యుతమీనన్, కుమారన్ సంయుక్తసోషలిస్టుపార్టీ తరపున శ్రీయుతులు

(మిగతా 6 వ పేజీలో)

ప్రధానితో అమెరికా రాయబారి చర్చలు

విదేశాంగ విధానం, ఆర్థిక సమస్యలపై

న్యూఢిల్లీ నవంబరు 11

అమెరికా రాయబారి చెస్టర్ బౌల్సు నేటి సాయంత్రం ఇక్కడ ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రిని కలుసుకొని విదేశాంగ విధానం ఆర్థిక సమస్యలు మున్నగు విషయాలపై చర్చించినట్లు తెలుస్తున్నది

ఈ చర్చలు రెండు గంటలపాటు జరిగాయి విదేశాంగమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ ప్రధాన మంత్రి కార్యదర్శి శ్రీ ఝా ఈ చర్చలలో పాల్గొన్నారు తర్వాత ప్రణాళికాసంఘ ఉపాధ్యక్షులు శ్రీ అశోకమెహతా కూడా చర్చలలో పాల్గొన్నారు

అమెరికా అధ్యక్షులు జాన్సన్‌కు వివరించేందుకు త్వరలోనే చెస్టర్‌బౌల్స్ అమెరికా వెళ్ళనున్నారు

రష్యన్ భాషలో "ఇండియా"

మాస్కోనుండి వెలువడే త్రైమాస పత్రిక

మాస్కో నవంబరు 11

భారతదేశం అనే పాక్షిక, రాజకీయ త్రైమాస పత్రిక రష్యన్‌భాషలో నెహ్రూ జన్మదినోత్సవమైన నవంబరు 14 వ తేదీన వెలువడుతున్నట్లు టాస్ వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

భారత-సోవియట్ ఆర్థిక వాణిజ్య సాంస్కృతిక సంబంధాలను వివరించే అనేక వ్యాసాలు ఈ పత్రిక తొలి సంచికలో వుండగలవని 'టాస్' వివరించింది.

ఒరిస్సా.

విద్యార్థుల కోర్కెలను అంగీకరించకపోతే తిరిగి రాష్ట్రవ్యాపిత సమ్మె

కార్యాచరణసమితి ప్రతినిధుల నిర్ణయం

భువనేశ్వర్ నవంబరు 11

విద్యార్థుల ఆందోళన సందర్భంలో అరెస్టు చేయబడిన విద్యార్థియేతరులను 24 లోపల విడుదలచేయాలనీ వారిపై నున్న కేసులను ఎత్తివేసుకోవాలనీ లేనిపక్షంలో సమ్మె ప్రారంభించుతామనీ విద్యార్థి కార్యాచరణ సమితి ప్రతినిధులు నేడిక్కడ సమావేశమై ప్రభుత్వానికి ఒక తుది హెచ్చరికను చేశారు

ఈ తుది హెచ్చరికను ప్రభుత్వం త్రోసివేసిందని ముఖ్యమంత్రి బిరేన్ మిత్ర ప్రకటించారు విద్యార్థులందరినీ విడుదల చేశామనీ విద్యార్థియేతరులను విడుదలచేయాలన్న కోర్కెను ప్రభుత్వం అంగీకరించజాలదనీ శ్రీ మిత్రా అన్నారు

సత్వర పరిష్కారం అవసరమని శ్రీ శాస్త్రి

న్యూఢిల్లీ నవంబరు 11

విద్యార్థుల ఆందోళన ఫలితంగా ఏర్పడిన పరిస్థితిని జాగ్రత్తగా పరిశీలించి ఆందోళన ఇంకా విస్తృతం కాకుండా తక్షణ దర్యాప్తు తీసుకోవాలని ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నేడిక్కడ అన్నారు

మద్రాసునుండి శ్రీ శాస్త్రి ఇక్కడకు తిరిగి వచ్చిన వెంటనే ఒరిస్సా పరిస్థితుల గురించి వ్యాఖ్యానించ వలసిందిగా పత్రికావిలేకరులు అడిగిన మీదట శ్రీ శాస్త్రి పైవిధంగాఅన్నారు

కేంద్ర హోంమంత్రి ఈ విషయాన్ని పరిశీలించుతూందని రాష్ట్ర మంత్రివర్గానికి తగు సహాయంచేయగలదని తాను భావించుతున్నానని తెలియజేశారు

డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్ ఒరిస్సా పరిస్థితులపై సమర్పించిన నివేదికను ప్రభుత్వ స్థాయిలోగాక పార్టీ స్థాయిలో పరిశీలించవలసి ఉంటుందని ఆయన అన్నారు ఆ నివేదికను ఇంకా పరిశీలించ వలసిఉంటుందని అన్నారు,

ఒరిస్సా నాయకులపై వచ్చిన ఆరోపణలు

కేంద్ర విచారణ సంస్థ సిఫార్సులపై ఒకటి రెండు రోజులలో ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 11

కొందరు ఒరిస్సా నాయకులపై వచ్చిన ఆరోపణలను విచారించిన అవినీతి నిరోధక సంస్థ సిఫారసులపై ఒకటి రెండు రోజులలో కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయం చేయనున్నది.

ఒరిస్సా సమస్యలకై ఏర్పరచిన మంత్రి వర్గ ఉపసంఘం ఈ నివేదికను ఈ వారాంతంలోగా పరిశీలిస్తుంది కేంద్ర హోమ్ మంత్రి శ్రీ నందా జయపూర్‌నుండి శనివారం ఇక్కడకు తిరిగి వస్తారు

కేంద్ర పరిశోధకసంస్థ బృందం ఒరిస్సా వెళ్ళి అక్కడ జరిపిన విచారణవల్ల ఈ ఆరోపణలపై పూర్తి విచారణ జరుపవలసిన అవసరం ఉందని స్పష్టమైంది.

ఒరిస్సాలో విద్యార్థుల ఆందోళనవల్ల ఏర్పడిన పరిస్థితులను నేడిక్కడ ఉన్నతస్థాయిలో పరిశీలించారు

ఈనేల ఉదయం ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీ బిజూపట్నాయక్ కేంద్ర హోంశాఖా మంత్రి శ్రీ నందాతో దీర్ఘ సంభాషణలు జరిపారు.

నిరాయుధీకరణ సమస్యపై ప్రపంచ శిఖరాగ్ర సభ జరపాలని తైనాన్ప్రభుత్వంచేసిన సూచనను మావో అధ్యక్షుడు మోరిసో సేటా ఇండోనేషియా అధ్యక్షుడు సోకర్నో తన సంయుక్తప్రకటనలో జరపర్చారు

దొంగవర్తకులపై అక్కడికక్కడ విచారణ చేయాలన్న నిర్ణయం సరైనదేనని శ్రీ జయప్రకాశ్

కోహిమా నవంబరు 12

ఆహార నిబంధనల ఎగవేతలో నేరంచేసిన వర్తకులను అక్కడికక్కడ ఎదారించి శిక్షలు విధించాలనే ప్రభుత్వ నిర్ణయానికి సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడు హరం వెలిబుచ్చారు అక్రమ వర్తకానికి తయారయ్యే వర్తకులను వ్యాపార వర్గాలు అదుపులో పెట్టలేక పోయాయని ఆయన అన్నారు నిజాయితీపరులైన వర్తకులు, వర్తక సంఘాలు వర్తక నియమావళిని పర్యవేక్షణకోసే ప్రభుత్వం ఎట్టి ఉత్తర్వులు జారీ చేసినా ఏమీ లాభం లేదని ఆయన అన్నారు

వెల్లూరులో హర్తాళ్

వెల్లూరు నవంబరు 12

ప్రభుత్వ ఆహారవిధానానికి నిరసన సూచకంగా వెల్లూరు పట్టణంలో నేడు పూర్తి హర్తాళ్ జరిపారు

భారతీయ వస్తువులు కొనుగోలు పెంపుకు హంగరీ ఆమోదం

న్యూఢిల్లీ నవంబరు 11

భారతదేశం నుండి తయారైన వస్తువుల కొనుగోలును పెంచడానికి హంగరీ అంగీకరించింది

టీ కాఫీ, ఇనుపఖనిజము జనపనార వస్తువులతోపాటు ప్రత్యేకించి బట్టలను రసాయనిక ఇంజనీరింగ్ ఉత్పత్తులను ఇతోధికంగా కొనుగోలు చేస్తుంది.

కేంద్ర వాణిజ్యశాఖ ఉపమంత్రి శ్రీ యన్ వి రామస్వామి నాయకత్వాన ఇటీవల హంగరీలో పర్యటించిన భారత వాణిజ్య ప్రతినిధి వర్గం హంగరీ ప్రభుత్వంతో ఈ కొనుగోలు వ్యవహారాలపై చర్చలు జరిపింది.

పరిశ్రమలకు పరిశోధనాగారాలకు ఉపకరించే యంత్రాలను, యంత్రపరికరాలను, సాధనాలను, పూర్తిస్థాయిలో భారతదేశంహంగరీ నుండి దిగుమతి చేసుకుంటుంది ఇనిగాక రసాయన పదార్థాలు మందులు ఇతర ఇంజనీరింగ్ ఉత్పత్తులను కూడా భారతదేశంహంగరీనుండి దిగుమతి చేసుకుంటుంది

'ఏడేండ్లపాటు ఆహార రేషనింగ్ అవసరం'

కేంద్ర ఆహారమంత్రి సుబ్రహ్మణ్యం ప్రకటన

హాంగ్‌కాంగ్, నవంబరు 12

భారతదేశంలో 5 నుండి 7 ఏండ్ల పాటు ఆహార రేషనింగ్ అవసరమని కేంద్రఆహారమంత్రిశ్రీసుబ్రహ్మణ్యం నేడిక్కడ ప్రకటించిన ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు

భారత దేశ ఆహార సంక్షోభంపై ఇటీవల ఢిల్లీలో ఆహార మంత్రితోసంప్రదించిన పార్ ఈస్ట్రన్ ఎకానమిక్ రివ్యూ మాజీసంపాదకుడు విల్సన్‌కు తన అభిప్రాయాలను తెలియజేస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం పైవిధంగా చెప్పారు

విల్సన్ అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ, పెద్ద పట్టణాలతోపాటు, కొరత ప్రాంతాలైన కేరళ పశ్చిమబెంగాల్ మహారాష్ట్రలలో రేషనింగ్ అవసరమని అన్నారు.

మనిషికి రోజువారీ 16 ఔన్సుల బియ్యం రేషన్ కావాలని సనాతనుల అభిప్రాయమని కాగా పాలు పిండి మున్నగు పాడి పరుకులు అందుబాటులో వుండి వాటిని కూడా ఆహార పదార్థాలుగా ఉపయోగించే కేరళ లాంటి ప్రాంతాల్లో మనిషికి రోజువారి 10 నుండి 12 ఔన్సుల బియ్యం చాలునని తాను భావిస్తున్నానని ఆయన చెప్పారు

ప్రభుత్వం తలపెట్టిన ఆహార ధాన్యాల కార్పొరేషన్ మూలంగా అవినీతి పెచుగుతుందన్న విమర్శను శ్రీ సుబ్రహ్మణ్యం ఖండించారు సమర్థవంతమైన యంత్రాంగంతోను, ఎన్నిక చేయబడిన అధికార్లతోను ఈ యిబ్బందిని తగ్గించవచ్చునని అన్నారు.

ఈ రేషనింగ్ ఎంతకాలం అవసరమన్నదానికి సమాధానం చెబుతూ ఐదు నుండి ఏడు సంవత్సరాల వరకూ అవసరమని తాను అభిప్రాయ పడుతున్నట్లు చెప్పారు పారిశ్రామిక విస్తరణ తోడ్పాటుతో వ్యవసాయరంగం మరింతగా అభివృద్ధి చెందగలదనీ ఆహార ఉత్పత్తులలో పాలీనా 5 శాతం పెంపుదలను భారతదేశం సాధించగలదని తానుఖచ్చితంగా నమ్ముతున్నట్లు కూడా ఆయన చెప్పారు

శ్రీ ఆదినారాయణరెడ్డి శ్రీ వావిలాలగార్ల ఎన్నిక

తిరుపతి యూనివర్శిటీ సెనేట్‌కు

తిరుపతి నవంబరు 11

కమ్యూనిస్టు శాసనసభ్యుడు శ్రీ వి కె. ఆదినారాయణరెడ్డి స్వతంత్ర సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య మరో ఇద్దరు శాసన సభ్యులు శ్రీ ఆళ్ళనిరెడ్డి శ్రీ టి నరసి హారెడ్డిగార్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభా నియోజకవర్గంనుండి శ్రీ వెంకటేశ్వరయూనివర్శిటీ సెనేట్‌కు ఎన్నుకోబడినట్లు నేడిక్కడ ప్రకటించారు.

కృష్ణలంక రక్షణకు కరకట్ట ఏర్పాటు

వచ్చే నెలనుంచి పని ప్రారంభంకావచ్చునిన డాక్టరు కె. ఎల్. రావు వెల్లడి

విజయవాడ, నవంబరు 12

విజయవాడలోని కృష్ణలంకకు వరద ప్రమాదం లేకుండా చేయడానికి 10 లక్షల వ్యయంతో కరకట్టను నిర్మించాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది

ఈ విషయాన్ని కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టరు కె ఎల్ రావు నేడిక్కడవెల్లడించారు ఈ కరకట్ట నిర్మాణం వచ్చే నెలనుంచి పారంభించ వచ్చునని ఆయన తెలిపారు.

సోవియట్-యుగోస్లావ్ వ్యాపార సంధి

మాస్కో నవంబరు 11

నేడిక్కడ సంతకాలు జరిగిన సోవియట్, యుగోస్లావియా వ్యాపార ఒప్పందం ప్రకారం అయిదేళ్లలో యుగోస్లావియా 26 కోట్ల డాలర్లు విలువగల 78 వాణిజ్య నౌకలను సోవియట్‌కు అమ్ముతుంది.

అయిదేళ్లలో రెండుదేశాలమధ్య వ్యాపారాన్ని ఏడాదికి 30 కోట్ల డాలర్ల వరకు పెంచాలని నిర్ణయించుకున్నారు.

పారిశ్రామిక యంత్ర సామగ్రి బొగ్గు పెట్రోలియం ఎరుకులు, దుక్కి ఇనుము రోల్డ్ ఇనుము మోటార్లు మొదలగువానిని సోవియట్ యూనియను సరఫరా చేస్తుంది.

యుగోస్లావియా ఓడలనేగాక, నాన్‌ఫెరస్ లోహాలను పొగాకు పాదరక్షలు, గృహాలంకరణ సామగ్రి, అల్లిక వస్తువులు మొదలగువానిని ఇస్తుంది నౌకలలో ప్రయాణీకుల ఓడల్లో ట్రాలరు, రెడ్డర్లు మూడు టాంకర్లు, సరుకుల ఓడలు వున్నాయి.

ఆయూబ్ ముర అభ్యర్థికి ముచ్చటగా మూడే ఓట్లు

ఢాకా నవంబరు 11

తూర్పుపాకిస్తాన్ ఎన్నికలలో ఢాకాలో ఆయూబ్‌ఖాన్ ముఖ తరపున పోటీ చేసిన ఒక అభ్యర్థికి కేవలం మూడు ఓట్లు మాత్రమే వచ్చాయి.

ఆ మూడింటిలో ఒక ఓటు ఆ అభ్యర్థిదే. ఇంత తక్కువ ఓట్లు రావటం పాక్ ఎన్నికలలో అపూర్వం!

కంట్రాక్టు కార్మికుల పని పరిస్థితులు

విచారణ కమిటీ

విజయవాడ, గుంటూరు రాక

హైద్రాబాద్, నవంబరు 11

కంట్రాక్టు కార్మికుల పని పరిస్థితుల గురించి విచారణ చేయడానికి రాష్ట్రప్రభుత్వం నియమించిన విచారణ కమిటీ ఏ జయవాడలో నవంబరు 14 15 తేదీలలోను గుంటూరులో నవంబరు 17 వ తేదీలోను విచారణ సాగించుతుంది.

లక్కదీవులలో బుద్ధుని విగ్రహం

కాలికట్ నవంబరు 12

అనీనుతై వున్న బుద్ధుని విగ్రహం ఒకటి లక్కదీవులలోని కాల్పని దీవిలో జయప్రదమైంది.

మీకెంతో ప్రియమైన పనామాకు సంబంధించిన సంగతులు



ధూమపానమునకు, బహుళాకరించుటకు మంచి ఆహ్లాదకరమైనవి పనామా

1 హాయినిగొలిపే పొగనిచ్చుటకు ఏరి కోరి కలిపిన వర్జీనియా పొగాకుల మిశ్రమమే మీ పనామా!

2 ఆ తరగతి బ్రాండ్‌ల అమ్మకంలో అగ్రస్థానం అందుకొని భారత దేశమందంతటా ప్రజాదరణతో పేరుపొందినది మీ పనామా

3 దేశములో ఎక్కువగా బాల భాగములందు వాడబడేది మీ పనామా,

4 ఈనాడు ప్రాముఖ్యతకు వచ్చిన 20 సిగరెట్లుండే ప్యాకెట్లను ఎన్నో ఏండ్లక్రితమే అమలులోనికి తెచ్చిన మొట్టమొదటి బ్రాండ్ మీ పనామా

గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ బొంబాయి - 58
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

GT (P) 635 A Ti Greers Advtg.

ఆహార కొరతకు ప్రతిపక్షాలే కారణమట

ఫూల్పూర్ ఉప ఎన్నికల ప్రచారంలో శ్రీమతి ఇందిరాగాంధీ వాదం

అలహాబాద్ నవంబరు 11

దేశంలో ప్రస్తుత ఆహారసంక్షోభాన్ని ప్రతిపక్షంవారే సృష్టిస్తున్నారని కేంద్ర సమాచార శాఖామంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఫూల్పూరు నియోజకవర్గ ఉపఎన్నికల ప్రచార సందర్భంలో మాట్లాడుతూ అన్నారు బరారూపూర్‌లో జరిగిన ఈసభలో శ్రీమతి ఇందిరాగాంధి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యంవల్ల గత మూడు నాలుగు వత్సరాలుగా వరుసలు తగినప్పటికీ అది ఏమాత్ర తగుదలకాదనీ అందుకు ఆదోళన చెందనవసరంలేదనీ పైపెచ్చు విదేశాలనుండి దిగుమతి చేసుకుంటున్నామనీ అన్నారు

ప్రభుత్వాన్ని బలహీనపరచాలనే ఉద్దేశంతో ప్రతిపక్షంవారు కొతమంది వర్తకులతో కలిసి ఆహార ధాన్యాలులేవని దేశంలో కరువోత్పాతం సృష్టిస్తున్నారనీ, వచ్చే రెండు మూడు నెలల్లో ఆసలే దొరకకనే స్థితి ఏర్పడబోతున్నట్లు పుకార్లు వ్యాప్తి చేస్తున్నారనీ అందుచేత ప్రజలు ఆందోళనపడి ఆహార ధాన్యాలను కొనివేసి నిల్వ చేసుకుంటున్నారనీ అందుచేత కొరత ఏర్పడుతూందనీ శ్రీమతి ఇందిరాగాంధీ వింత వ్యాఖ్యానం చేశారు

ఇట్టి కరువోత్పాతాన్ని సృష్టించిన అనంతరం ప్రతిపక్షాలు రాజకీయ ప్రతిష్ఠ సంపాదించుకోడానికి ఆందోళనోద్యమాలు ప్రారంభించుతున్నాయని శ్రీమతి గాంధీ ఆరోపణ చేశారు

ఈ ఆహార సంక్షోభాన్ని పరిష్కరించడానికి ప్రభుత్వం తీవ్ర కృషిచేస్తూందనీ పరిస్థితులు త్వరలోనే మెరుగు అవుతాయనీ అన్నారు ఆహార సమస్య ఒక జాతీయ సమస్య అనీ అందుచేత ప్రతిపాదుడు దీనిని పరిష్కరించడానికి కృషిచేయాలనీ అన్నారు.

కుల, మత తత్వాలను పొగొట్టాలని అన్నారు

ఈ నియోజకవర్గంనుండి పోటీచేస్తున్న శ్రీమతి విజయలక్ష్మి పండిట్ కూడా సభలో మాట్లాడారు

1300 మంది విద్యార్థులను చెదరగొట్టడానికి 2500 మంది పోలీసులు

టోకియో నవంబరు 11

అమెరికా అణ్వస్త్ర జలాంతర్గాములు జపాను రేవులలో ప్రవేశించడానికి జపాను ప్రభుత్వం అనుమతించినందుకు నిరసనగా ఇక్కడ అతివాద విద్యార్థులు సాగిస్తున్న ఆందోళన ప్రదర్శనను అణచడానికి పోలీసులు పెద్ద ఎత్తున సమీకరించవలసివచ్చింది

1300 మంది విద్యార్థులు అనుమతి లేని ప్రదర్శనలో పాల్గొనగా వారిని చెదరగొట్టడానికి 2500 మంది పోలీసులు సమీకృతులయ్యారు

విద్యార్థి నాయకుణ్ణి పోలీసులు అరెస్టు చేశారు.

విశాలాంధ్ర

ధనికవర్గాల పన్నుల ఎగవేత

ధనికవర్గాల పన్నుల ఎగవేత ద్వారా ప్రతిఏటా ప్రభుత్వానికి కోట్ల కొలది రూపాయలు నష్టంవస్తున్నదనే విషయం జగద్విదితం అయితే ఈ ఎగవేతకు బాధ్యులెవరు? ఈ అరిష్టాన్ని అరికట్టే మార్గమేమిటి అనే ప్రశ్నకు సరియైన సమాధానం అవసరం

మద్రాసులో కస్టమ్స్, ఎక్సైజ్ శాఖల ఉద్యోగుల సమావేశంలో, కేంద్ర ఆర్థికమంత్రి కృష్ణమాచారి ప్రసంగిస్తూ కస్టమ్స్ ఎక్సైజ్ శాఖలకు చెందిన ఉద్యోగులలో అవినీతి, లంచగొండితనం విపరీతంగా ఉన్నదని నూటికి 70 వంతుల వరకూ పాగుతున్న పన్నుల ఎగవేతకు ఇదే ప్రధాన కారణమనీ అన్నారు

70 శాతం వరకు ధనిక వర్గాల పన్నుల ఎగవేత జరుగుతున్నదని కేంద్ర ఆర్థిక మంత్రి స్వయంగా అంగీకరించినందుకుసంతోషించవచ్చు కాని అందుకు బాధ్యత యావత్తూ ఆయా శాఖల ఉద్యోగులపైననే పూర్తిగా మోపటంమాత్రం సరికాదు

ఎక్సైజ్ శాఖలలో ముఖ్యంగా కస్టమ్స్ ఎక్సైజ్ శాఖలలో అవినీతి, లంచగొండి తనం విశృంఖలంగా ఉన్న మాటనిజం. ఇందుకు బాధ్యత ఆయా శాఖల ప్రభుత్వోద్యోగులతోపాటు బజారువారికంటె హెచ్చుగానే కాంగ్రెసు మంత్రులు కాంగ్రెసు నాయకులు వహించ వలసి ఉంటుంది

ఎన్నికల సమయంలోనూ, కాంగ్రెస్ మహాసభలు జరిగే సందర్భాలలోనూ కాంగ్రెస్ నిధులకు కోట్లకొలది ధనం సమకూరించే గుత్త వ్యాపార వర్గాలే పన్నుల ఎగవేతను సాగిస్తున్నారు ఎవరైనా ప్రభుత్వోద్యోగి, నిజాయితీతో ప్రవర్తించి గుత్తపెట్టుబడిదారులపై కేసులు నమోదు చేసినా వారు ఏ కాంగ్రెసు మంత్రులనో నాయకులనో ఆశ్రయించి, కేసులను మాఫీచేయించుకున్న ఉదాహరణలు అనేకం ఉన్నాయి కాంగ్రెసు నాయకులపైన మంత్రులపైనా ఇంత ప్రభావం కలిగి ఉన్న గుత్త పెట్టుబడిదారులపై కేసులు పెట్టటానికి ప్రభుత్వోద్యోగులు వెనుకాడటంలోనుఆశ్చర్యంలేదు

కనుక అవినీతి, లంచగొండితనాలను గురించి ప్రభుత్వోద్యోగులకు హితోపదేశం చేస్తున్న కేంద్ర ఆర్థిక మంత్రి కృష్ణమాచారి ముందుగా తమ ప్రవర్తనను దేశీయ విదేశీయ గుత్తవర్గాలతో తమకుగల సంబంధాలను గుర్తుచేసుకోవటం మంచిది

బర్డ్ అండ్ కంపెనీ అను విదేశీ సంస్థతో లాలూచీపడ్డందుకుదుర్కొని లోగడకృష్ణమాచారి దేశంలోని బొగ్గు ధరలను తగ్గించినట్లు ఈమధ్యనే రాజ్యసభ చర్చలలో శ్రీ మ్యూనిస్టు సభ్యుడు శ్రీ గోవిందన్‌నాయర్ లిఖిత పూర్వక సాక్ష్యాధారాలతో నిరూపించడం, ఆర్థిక మంత్రి దాంతో నిరుత్తరుడైన విషయం జ్ఞప్తికి తెచ్చుకోవడం అవసరం

ఇంతవరకు దేశంలో సుమారు 4 లక్షల మంది పన్నుల ఎగవేతదార్లను ప్రభుత్వం గుర్తించిందని బహుశా వచ్చే మార్చి నెల నాటికి ఈ సంఖ్య 6 లక్షలకు పెరగవచ్చునని ప్రత్యక్ష పన్నుల సంపూర్ణాధికారి శ్రీ కె పి సింగ్ ప్రకటించారు బొంబాయి కలకత్తా మద్రాసు తదితర ముఖ్య నగరాలలో కొన్ని వర్తక సంస్థల పైన, వీని మా పరిశ్రమకు సంబంధించిన వ్యక్తుల ఇండ్లపైన ఇటీవల జరిపిన సోదాల ఫలితంగా సుమారు కోటి రూపాయల విలువైన గుప్త ధనం నగదు, బంగారు తదితర రూపాలలో లభించిందనికూడా ఆయన వెల్లడి చేశారు

గుప్తధనాన్ని గురించిన సమాచారం ప్రభుత్వానికి అందజేసేవారికి ప్రస్తుతంపలె 25 శాతం కాక 75 శాతంవరకూ బహుమతుల నివ్వాలనీ, పన్నుల ముదింపు సమయంలో తమ తమ అస్తుల సమాచారాన్ని స్వచ్ఛమంగా అందజేసే అధికారులతో సహకరించిన వారిపై శిక్షణ జరిమానాలు విధించబడవని కూడా శ్రీ సింగ్ తెలియజేశాడు గుప్త ధనాన్ని బైటికి లాగటానికి ఈ చర్యలు తోడ్పడగలవనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చాడు

గుప్తధనం దేశంలో విపరీతంగా ఉన్నమాట వాస్తవం ఇటీవల ఒక కలకత్తా కంపెనీని అధికారులు సోదా చేయగా 15 లక్షల విలువైన గుప్త ధనం పదిరూపాయల నూరురూపాయల నోట్లరూపంలో మూడు గోనె సంచుల నిండా లభించిందంటేనే గుప్తధనం ఎంత పెద్దఎత్తున కూడ బెట్టబడుతున్నదో వ్యక్తమౌతున్నది

గుప్తధనాన్ని బైటకులాగటానికి ప్రజాసహకారం అవసరమనే విషయంలో సందేహంలేదు ఆ విధంగా ప్రభుత్వంతో సహకరించిన వారికి పారితోషికాలు ఇవ్వవచ్చు

కాని కేవలం ఇట్టి చర్యలద్వారానే దేశంలో సుమారు 3 వేల కోట్ల మోతాదులో ఉన్న గుప్త ధనాన్ని బైటికిలాగటమూ పన్నుల ఎగవేతను అరికట్టటమూ సాధ్యంకాదు

దొంగ తనంగా దిగుమతవుతున్న నగలు నాణేలు, గడియారాలు వంటి విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్న అధికారులు తిరిగి వాటిని వేలం పాటకు పెడుతున్నారు ఎవరైతే దొంగ రవాణాను పోత్సహిస్తున్నారో వారే,ఆ వస్తువులను తిరిగి కొని, మార్కెట్లో అరకం దొంగ సరుకును బాహాటంగా అమ్ముకోవటం జరుగుతున్నది ఇది అంతా అధికారులు, గుత్త వర్గాలు లాబాబీ పడటంవల్ల జరుగుతున్న మోసం

గుప్తధనం సాయంతో గుత్త వర్గాలు వటావ్యాపారం చేస్తున్నారు ముఖ్యంగా ధాన్య వ్యాపారంలోచట్టావ్యాపారం ఈ గుప్తధనం తోడ్పాటుతోనే జరుగుతున్నది కనుక చట్టవ్యాపారాన్ని, ముఖ్యంగా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే తిండిగింజల చట్టవ్యాపారాన్ని ప్రభుత్వం నిషేధించనిదే గుప్త ధనాన్ని వెలికి లాగటం అసాధ్యం

బంగారు కడ్డీలు, వెండి, నగదు విలువయిన నగల రూపంలో గుప్త ధనం ఉంటున్నది ఈ గుప్త ధనాన్ని బ్యాంకులలోని నీరువాలలోనే ఆయా వ్యక్తులు దాస్తున్నట్లు ఇటీవల జరిగిన దాడులలో వెల్లడైంది అంతేకాదు బ్యాంకింగ్ పరిశ్రమ ప్రత్యక్ష పరోక్ష సహాయం లేకపోతే అసలు గుప్తధనం చలామణియే అసాధ్యం కనుక గుప్త ధనాన్ని బైటికి లాగాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి కున్నట్లయితే బ్యాంకులను జాతీయం చేయటం, చట్టవ్యాపారాన్ని నిషేధించటం అత్యవసరం

మౌలికమైన ఈ చర్యలు తీసుకోకుండా కేవలం ప్రభుత్వోద్యోగులలోని అవినీతి ఒక్కటే పన్నుల ఎగవేతకు మూల కారణమైనట్లు ఆర్థిక మంత్రి చిత్రించటం వాస్తవ విషయాలనుండి ప్రజల దృష్టిని మళ్ళించటానికి మాత్రమేతోడ్పడుతుంది

అన్నిరకాల బట్టలకు కంట్రోలు విధించే పరిస్థితి

వి. పి. నాయక్ హెచ్చరిక

బొంబాయి, నవంబరు 11

కంట్రోలు విధించని వస్త్రాల ధరలు పెంచిన పక్షంలో కంట్రోలు విధానాన్ని అ వస్త్రాలకు గూడా వర్తింపచేయవలసి వస్తుందని కాశీ పరిశ్రమాధిపతులను హెచ్చరిస్తూ మహారాష్ట్ర ముఖ్యమంత్రి, కాశీపట్టుకంట్రోలు సలహాసంఘ అధ్యక్షులైన శ్రీ వి పి నాయక్ నేడిక్కడ అన్నారు తమ బాధ్యతను గుర్తెరిగి సరసమైన ధరలకు అమలులో వుండేలా వ్యాపారులు, పరిశ్రమాధిపతులు వ్యవహరించాలని నేడు సెక్రటేరియట్ భవనంలో జరిగిన సలహాసంఘ ప్రథమ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ నాయక్ అన్నారు

ఈ సలహా సంఘంలో ప్రభుత్వ పారిశ్రామికసంస్థల, వినిమయదారుల, వ్యాపారుల ప్రతినిధులు మొత్తం 21 మంది సభ్యులు ఉన్నారు.

ప్రజలు మామూలుగా వాడే రకాల వస్త్రాలపై 40 శాతానికి తగ్గకుండా, ధరలపైన కంట్రోళ్ళు విధించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని దృష్టిలోపెట్టుకొని ఈ సలహాసంఘం ఏర్పాటుచేయబడింది.

వినియోగదారుల ప్రయోజనాల రక్షణ నిమిత్తం కంట్రోళ్ళు ప్రవేశపెట్టామని కేంద్ర వాణిజ్యశాఖమంత్రి శ్రీ మనూభాయ్ షా, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి నాయక్ సమావేశంలో స్పష్టీకరించారు. సామాన్య మానవునికి జీవితావసరాలైన తింది, గుడ్డ వరసమైన ధరలకు అందింపజేసే బాధ్యత ప్రభుత్వానిదేనని వారు సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు

స్వచ్ఛంద కంట్రోల్ విధానం అనుకున్న విధంగా విజయవంతం కానందున ప్రభుత్వం దట్టబద్ధ కంట్రోళ్ళను విధించాల్సి వచ్చిందని శ్రీ మనూభాయ్‌షా అన్నారు

ప్రజలు మామూలుగా ఉపయోగించే రోజువులు, చీరెలుమొదలైన వస్త్రాలఉత్పత్తిని 10 నుండి 15 శాతం వరకు పెంచాలని, వాటి ధరలను 8 నుండి 10 శాతంవరకు తగ్గించేందుకు ప్రయత్నాలు చేయాలని మనూభాయ్‌షా అన్నారు

వ్యాపారులకు 18 శాతం లాభం వదలివేయబడుతున్నదని దట్టబద్ధ కంట్రోళ్ల విధించారనే వాకులో వాస్తవాన్నాయ్ తగ్గించటానికి ప్రయత్నింప గూడదని పరిశ్రమాధిపతులను హెచ్చరిస్తూ కేంద్ర వాణిజ్యమంత్రి అన్నారు.

ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రణాళికా పురోగమనం తీరు తెన్నులు-2

పారిశ్రామికాభివృద్ధి జరగనిదే వ్యవసాయాభివృద్ధిగాని, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికాని జరగదు గతరెండు ప్రణాళికల కాలంలోనూ మూడవ ప్రణాళికలోను కూడా ఆంధ్రదేశం పారిశ్రామికంగా చాలా వెనుకబడి వుంది రాష్ట్రపారిశ్రామికాభివృద్ధిని సాధించడానికి ప్రభుత్వం తగిన పట్టుదల, చొరవను దూరదృష్టిని ప్రదర్శించలేక పోతోంది కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తున్న పరిశ్రమలలో మన రాష్ట్రానికి తగిన వాటాను సాధించగలేకపోయింది ప్రయివేటు పెట్టుబడిదారులను ప్రోత్సాహించి పరిశ్రమలను పెట్టించనూ లేకపోయింది

పరిశ్రమల స్థాపనకు యివ్వబడుతున్న లైసెన్సులనుచూస్తే అవి పనరాష్ట్రానికి దాల తక్కువగానే వచ్చాయి. ప్రయివేటు పరిశ్రమాధిపతులు కొద్దిపాటి లైసెన్సులలోకూడ వగానికి బదులుగా ఏని ప్రారంభించకుండా వున్నవే, పోనీ రాష్ట్ర ప్రభుత్వమైన చొరవతో పరిశ్రమల అభివృద్ధికి ఇతర రాష్ట్ర ప్రభుత్వాలవలె పూనుకొంటున్నదా అదీలేదు తూర్పుయూరపు సోవియట్ దేశాలతోనూ సోవియట్ యూనియన్‌తోనూ సంప్రదాలు పెట్టుకొని వారి సహాయాన్ని పొందడానికి వున్న అవకాశాలను కూడ ఈ ప్రభుత్వం సరిగా వినియోగించుకోవడం లేదు ఇటీవల డ్డాడు చెన్నారెడ్డి గారు సోవియట్ యూనియన్, ఇతర సోషలిస్టు దేశాలకు వెళ్ళివచ్చి ఆ దేశాల సహకారం బాగా లభిస్తాందని కూడా ప్రకటించారు మాటలతోనేసరిపుచ్చక ఈ సహాయాన్నిపొందడానికి గట్టి ప్రయత్నాలు చేయాలి

కేంద్రప్రభుత్వపు శీతకన్ను

ప్రభుత్వ రంగంలో పరిశ్రమల నిర్మాణానికి పెద్ద మొత్తాలు ఖర్చు పెట్టబడుతున్నాయి. ఈ మొత్తాలలో ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధికి కూడా తగిన వాటా లభించినట్లయితే మన రాష్ట్రం ఇతర రాష్ట్రాల కన్న ఇంత వెనుకబడి వుండ వలసిన పని లేదు వివిధ ప్రాంతాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం స్థాపిస్తున్న పరిశ్రమలను కేటాయించాలని ప్రణాళికా లక్ష్యంలో చెప్పినా అవరణ దానికి విన్నంగా వుంటోంది అలాగే ప్రయివేటు వ్యక్తులకి పరిశ్రమలకు లైసెన్సు నిచ్చేటప్పుడు కూడ ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొంటే ఆంధ్ర ప్రదేశ్‌కు కొంత న్యాయమైనా జరిగివుండేది

రెండవ ప్రణాళిక కాలంలో ప్రభుత్వ రంగంలో తలపెట్టబడిన బోధన్ న్యూస్‌ప్రింటు ఫ్యాక్టరీ మెరైన్ డీసెల్ ఇంజన్ ఫ్యాక్టరీ కార్బన్ బ్లాక్ ఫ్యాక్టరీకి సున్న చుట్టబడ జరిగింది విశాఖ డ్రైడాక్ నిర్మాణం రెండోప్రణాళికనుండి యూడవ ప్రణాళికకు వచ్చి మొదటి రెండు ప్రణాళికలలోనూ కేంద్ర ప్రభుత్వం 2600 కోట్లు పరిశ్రమలు నిర్మాణం గనుల అభివృద్ధికి ఖర్చుచేసే ఆంధ్రప్రదేశ్‌లో పెట్టిన మొత్తం ఖర్చు 40 కోట్లు మాత్రమే అలాగే మూడవ ప్రణాళికలో కేవలం పరిశ్రమల వద్దకే కేంద్రం రు 1225 కోట్లు ఖర్చుపెడుతోంది మన రాష్ట్రములో కేంద్ర రంగంలో నిర్మిస్తున్న ఎరువుల మందుల ఫ్యాక్టరీ భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ ప్రాగాటూల్సు ఫ్యాక్టరీ విస్తరణ విశాఖ డ్రైడాక్ నిర్మాణం, చేయుచే మొదలగునవన్నీ కలుపుకొన్నా రు 43½ కోటకు మించదు

రాష్ట్రప్రభుత్వం కొత్తగూడెం ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణానికి పూనుకొనికూడా దానిని ఎరమించుకొని ఆంధ్ర పుగర్సువారికి అప్పగించటం జరిగింది మూడవ ప్రణాళికలోనే ఉత్పత్తి ప్రారంభించవలసిన ఈ ఫ్యాక్టరీకి ఇప్పటివరకు స్థలసేకరణ వగైరా ప్రాథమిక పనులుకూడ జరగలేదు వస్తే గిస్తే నాల్గవ ప్రణాళికలో ఏమైనా ఇని పూర్తి అవుతుందేమో! ఇక రామగుండ్రి పేదమిల్లు ఎస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకొని ఫ్యాక్టరీ విస్తరణకు కావలసిన నూతన యంత్రాలను కూడ తెచ్చింది. చివరకు దీనిని ఒక శాయింటు కంపెనీ యాజమాన్యానికి వప్పగించటం జరిగింది.

నాలవ ప్రణాళిక కాలంలోనైనా ప్రభుత్వ రంగంలో నిర్మింప తలపెట్టిన పరిశ్రమలలో ఏ 600-700 కోట్ల పెట్టుబడిగల పరిశ్రమలనైనా కేంద్రం మనరాష్ట్రానికి కేటాయించేటట్లు చూడాలి అలాగే లైసెన్సులు పొందిన ప్రయివేటు వ్యక్తులు తమ పరిశ్రమలను త్వరగా ప్రారంభించేందుకుగాను తగినవసతులు తీసుకోవాలి 4 వ ప్రణాళికలో ఎక్కువ పరిశ్రమలను మన రాష్ట్రం లో పెట్టడానికి అవసరమైన ప్రోత్సాహం యివ్వాలి పై తరగతులో పాటు రాష్ట్ర ప్రభుత్వంకూడ చొరవతో పరిశ్రమల స్థాపనకు పూనుకోవాలి.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి

పారిశ్రామికాభివృద్ధికైనా, వ్యవసాయాభివృద్ధికైనా విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చాలాముఖ్యం ఈ విషయంలో అనేక రాష్ట్రాలకన్నా మన రాష్ట్రం వెనుకబడే వుంది 3 వ ప్రణాళికలో పెట్టుకొన్న ఉత్పత్తి లక్ష్యంకూడ నెరవేరే అవకాశంలేదు కేంద్ర జలవిద్యుత్ కమిషన్ వారు మన రాష్ట్రములో 1953-59 సంవత్సరములలో జరిపిన సర్వే ప్రకారం 1965 66 నాటికి విద్యుదుత్పత్తిశక్తి 660 మెగావాట్లకు 1970-71 నాటికి 990 మెగావాట్లకు పెంచవలసి వుంటుంది కాని ఇటీవలి అంచనాలనుబట్టి 1965-66 నాటికి మన రాష్ట్ర గరిష్ట డిమాండు 700 మెగావాట్లను పైగానూ 1970-71 నాటికి 1200 మెగావాట్లుగానూ వుంటుంది అంటే 1960-61 నాటికి సాధించిన ఉత్పత్తిశక్తి 213 మెగావాట్లకు మినహాయిస్తే 1965-66 నాటికి అదనంగా 537 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని సాధించాలి

ప్రారంభంలో మూడవ ప్రణాళికాకాలంలో అదనంగా 460 8 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయాలని తలపెట్టుకుంది

వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి

తుంగభద్ర నుండి -	28 8 మెగావాట్లు
నెల్లూరుదర్శల్‌స్కీం-	30 0
ఎగువ పీలేరు -	120 0
కొత్తగూడెం -	120 0
రామగుండం -	60 0
నాగార్జునసాగర్ -	100 0
మిడ్‌జిల్ స్టేషన్లు -	2 0
	460 8 మెగావాట్లు

మూడవప్రణాళికలోని రెండవ సంవత్సరం చివరివరకు శ్రీశైలం - నాగార్జున సాగర్ విద్యుత్ పథకానికి కేంద్రం అనుమతి లభించలేదు అందువల్ల దీనిని మినహాయించి దాని మిడ్‌జిల్ స్టేషన్ పథకాన్ని వదలుకొన్నారు హైదరాబాద్‌లో రెండు టర్బోగాస్ సెట్లు నెలకొల్పారు ఈ విధంగా తిరిగి 381 మెగావాట్ల ఉత్పత్తి పథకాలు చేపట్టబడ్డాయి

కాని ఈ పథకాలు కూడ అనుకున్న ప్రకారం సాగటంలేదు రామగుండం స్కీమును గురించి ఇంత వరకు అమెరికన్ సంస్థలతో అగ్రిమెంటు కుదరలేదు

అందువల్ల ఈ పథకం మూడవ ప్రణాళిక కాలంలో పూర్తికావని రాష్ట్ర ఇరిగేషన్ విద్యుత్ శాఖామంత్రి శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి గారు ఇటీవలనే ప్రకటించారు. క్రొత్తగూడెం పథకం సాగుతోంది కాని 1965-66 నాటికి అది పూర్తిగాకపోవచ్చు అందువల్ల ఆశించినట్లుగా 1965-66 నాటికి 380 మెగావాట్ల అదనపువిద్యుచ్ఛక్తి ఉత్పత్తిలక్ష్యం నెరవేరదు

ఇతర రాష్ట్రాలతో పోల్చినపుడు మనరాష్ట్రం

విద్యుచ్ఛక్తి ఉత్పాదక శక్తిని బట్టి దేశ మొత్తం మీద 1950-51 లో మన రాష్ట్రం మనం ప్రమాణంలో వున్న మార్యమికం. హైస్కూలు విద్యలో దేశం మొత్తం మీది సగటు ప్రమాణం కన్నా ఆంధ్రప్రదేశ్ వెనుకబడే ఉంది.

ఖూటక భూసంస్కరణలు

భూసంస్కరణ చట్టాలను నామ మాత్రం చేసిన మనత బహుశా దేశ మొత్తం మీద ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గానికే దకుతు

వివిధ రాష్ట్రాలలో విద్యుదుత్పత్తి శక్తి

రాష్ట్రము పేరు	1950-51 మెగావాట్లలో	క్రమం	1960-61 మెగావాట్లలో	క్రమం	1962-63 విద్యుత్శక్తి వాడకం మిలియన్ కిలోవాట్ గంటలలో	క్రమం
పశ్చిమ బెంగాలు	522	1	986	1	2510	3
మహారాష్ట్ర	488	2	827	2	3761	1
బీహారు	45	7	591	3	1155	6
మద్రాసు	168	4	541	4	2791	2
ఉత్తర ప్రదేశ్	184	3	460	5	1167	5
గుజరాత్	—	—	373	6	—	—
మధ్యప్రదేశ్	49	9	305	7	595	11
పంజాబ్	68	6	271	8	1398	4
ఆంధ్రప్రదేశ్	43	8	270	9	765	8

వివిధ రాష్ట్రాలలో విద్యుదుత్పత్తి తలసరివాడకం

తలసరి వాడకం కిలోవాటు గంటలలో

రాష్ట్రం పేరు	1955-56	1962-63
మద్రాసు	24 1	80 9
పశ్చిమబెంగాలు	55 4	70 2
పంజాబు	11 8	67 2
బొంబాయి (గుజరాత్ కలిసి)	45 1	61 0
మైసూరు	28 6	42 4
కేరళ	17 9	42 1
ఒరిస్సా	0 8	34 2
బీహారు	6 4	24 3
ఆంధ్రప్రదేశ్	4 8	20 8
దేశ మొత్తం మీద	18 2	40 4

1962 63 లో తలసరి వాడకంలో దేశం మొత్తంతో పోల్చుకుంటే ఆంధ్రప్రదేశ్‌లో సగమేవుంది మద్రాసుతో పోల్చుకుంటే మన రాష్ట్రంలో వాడకం నాలవ వంతే వుంది.

గ్రామాలకు పట్టణాలకు విద్యుచ్ఛక్తిని సప్లయి చేయడ లో మాత్రం 4 వ స్థానంలో వుంది మన రాష్ట్రం మూడవ ప్రణాళిక చివరకు మద్రాసురాష్ట్రంలోని మొత్తంగ్రామాలలో నూటికి 68 7 వంతులు శేరళలో నూటికి 47 2 వంతుల గ్రామాలు పంజాబులో నూటికి 35 4 వంతుల గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి చేయ బడుతుంది కాగా ఆంధ్రప్రదేశ్‌లో మూడవప్రణాళిక చివరకు మొత్తం గ్రామాలలో నూటికి 16 2 వంతులకు విద్యుచ్ఛక్తి సప్లయి చేయబడుతుంది

నిరుద్యోగులు

నిరుద్యోగులను గురించి ఇంతవరకు సరైన అంకెలులేవు. అయినా వున్నవాటిని బట్టి చూస్తేనే రెండవ ప్రణాళిక చివరకు మన రాష్ట్రంలో ప్రభుత్వం చేసిన నిరుద్యోగుల సంఖ్య 3 75 లక్షలు 1961-64 మధ్య క్రొత్తగా ఉద్యోగాలు చూపవలసినవారు 12 59 లక్షలమంది వుంటారని, మూడవ ప్రణాళిక చివరకు 5 55 లక్షల నిరుద్యోగులు వుంటారని అంచనావేయబడి ది. మూడవ ప్రణాళికలో అనుకున్న పకారం ఉద్యోగాలు దొరికాయా లేదా అనే విషయం స్పష్టంగా తెలియదు. కాగా బంగారు క్రోలు ఆర్డరువల్ల వేలమంది స్వర్ణకారులు నిరుద్యోగులయ్యారు వ్యవసాయ కూలీలలో కూడా పని లేకుండా పడిపోతున్నాయి పట్టణాలలోనూ, పల్లెప్రాంతాలలోనూ నిరుద్యోగం పెరుగుతుంది 1963 ప్రారంభములో రిజిస్టరయినవారు 1 19 000 వుండగా, 1963 లో క్రొత్తగా 2 24 000 రిజిస్టరుచేయించుకున్నారని వీరిలో 29 000 మందికిమాత్రమే ఉద్యోగాలు దొరికాయని ఎంపాయిమెంట్ ఎక్స్ఛేంజివారి లెక్కలు తెలియజేస్తున్నాయి ఈ లెక్కల ప్రకారమే 1963 లో రిజిస్టరు చేయించుకున్నవారి సంఖ్య 1961 కన్న 15% అదనం 1963 లో ఉద్యోగాలు దొరికినవారిసంఖ్య 1961 కన్న 8 8% తక్కువ ఉద్యోగాలు దొరకక రిజిస్ట్రేషను పునరుద్ధరించుకోనివారి సంఖ్య 1961 కన్న 1963లో 9% అదనం. దీనినిబట్టి రాష్ట్రంలో నిరుద్యోగసమస్య రోజురోజుకు తీవ్రమౌతుందని స్పష్టం.

విద్యాసదుపాయాలు, ఆరోగ్యకర విషయంలోను మన రాష్ట్రం ఎంతో వెనుకబడివుంది ఆరోగ్యతలో 1951 లోను తిరిగి 1961 లో కూడా మన రాష్ట్రం 10 వ స్థానంలోను వుంది మొత్తం జనాభాలో ఆరోగ్య శాతం ఈ క్రింది ఎదంగా వుంది

	దేశం మొత్తంమీద	ఆంధ్రప్రదేశ్‌లో
1951	16 6	13 1
1961	24 0	21 2

1961 లో శేరళలోఆరోగ్యత మొత్తం జనాభాలో 46,8 శాతంమద్రాసులో 31 4 శాతం గుజరాత్‌లో 30 5 శాతం మహారాష్ట్రంలో 29 8 శాతం వుంది. మనరాష్ట్రం దేశమొత్తం మీది సగటు ప్రమాణం కన్నా కూడా తక్కువగా వుంది.

ప్రాథమిక, మధ్యమ, హైస్కూలు విద్యలో నత్యకిస్తున్న వివిధ వయస్సు గల బాలబాలికల వివరాలు ఈ క్రింది విధ గా వున్నాయి

	1960-61 లో దేశంమొత్తం	1960-61లో ఆం. ప్రదేశ్‌లో
6-11 సంవత్సరాల మధ్య బాలుర పిల్లలు	61 1	61
11-14 మధ్య పిల్లలు	22 8	18.1
14 17 మధ్య పిల్లలు	11 5	9 7
ప్రాథమిక విద్యలో బాలురు దేశం మొత్తం		

సంజీవరెడ్డి కాంస్య విగ్రహానికి పోలీసు కాపలా

విజయవాడ నవంబరు 11

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీకామరాజ్ విజయవాడలో ఆవిష్కరించిన శ్రీసంజీవరెడ్డి కాంస్య విగ్రహానికి నిన్నటి నుండి పోలీసు కావలా ఏర్పాటు చేశారు

శ్రీ సంజీవరెడ్డి విగ్రహ ప్రతిష్ఠాపనను వ్యతిరేకిస్తూ కొన్ని వరాల ప్రజలు ముఖ్యంగా ప్రతిపక్షాల వారు తీవ్రంగా విమర్శించారు ప్రతిపక్షాల కార్యకర్తలు విగ్రహానికి ప్రమాదం కలిగిస్తారనే అనుమానంతో పాయుధ పోలీసు దళాన్నికావలాపెట్టామని అధికారులు చెప్తున్నారు

ప్రధానికి ఎస్ ఎస్ పి నాయకుల అభినందన విగ్రహాన్ని ప్రతిష్ఠించని కారణంగా

యస్ యస్ పి రాష్ట్ర నాయకులు శ్రీయుతులు జొన్నలగడ్డ రామలింగయ్యటి, చౌదరి ఈ విధంగా ప్రకటిస్తున్నారు

శ్రీ సంజీవరెడ్డి విగ్రహ ప్రతిష్ఠాపనతో ఎట్టి సంబంధం పెట్టుకోకుండా వుండవలసిందిగా విజయవాడ పట్టణ ప్రజలు లేఖల ద్వారా టెలిగ్రాముల ద్వారా ప్రధాని శాస్త్రిని కోరారు. ఇందుకు తోడుగా ఈ విషయంలో ప్రధాని శాస్త్రిపై పెక్కుమంది ఎ ఐ సి సి సభ్యులు ఒత్తిడి తెచ్చారు తత్ఫలితంగా ప్రధాని శాస్త్రి విగ్రహప్రతిష్ఠాపన తానుచేయకూడదనే నిర్ణయానికి వచ్చారు ఈ సందర్భంలో ఉచిత నిర్ణయాన్ని గైకొన్న ప్రధానిశాస్త్రిని విజయవాడ ప్రజలు హృదయపూర్వకంగా అభినందిస్తున్నారు

(శ్రీ శాస్త్రిచేతనే సంజీవరెడ్డి విగ్రహప్రతిష్ఠాపన జరుగుతుందని ఆహ్వాన పత్రికలలో ప్రచురించబడింది కాని చివరకు శాస్త్రికి మారుగా శ్రీ కామరాజ్‌విగ్రహ ప్రతిష్ఠాపన కావించాడు)

బర్మా కాందిశీకులను టీచర్లుగ నియమించు ఏర్పాట్లు

మద్రాసు నవంబరు 11

బర్మానుండి వలస వచ్చేవారిలో తమిళ, తెలుగు, ఉరూదూలను బోధించగలవారిని మద్రాసు రాష్ట్రంలోని పాఠశాలలో టీచర్లుగా నియమించటానికి ప్రైవేటు యాజమాన్యం క్రింద నడుస్తున్న పాఠశాలలో ఏర్పాట్లు జరుగుతున్నాయి ఈ పాఠశాలలో ఉపాధ్యాయుల నియామకానికి వయఃపరిమితి లేనికారణంగా కాందిశీకులను నియమించటంలో క్యూలేమీ ఉండవు

రేవు కార్మికులపట్ల ప్రభుత్వ విధానం

శ్రీ కులకర్ణి విమర్శ

కలకత్తా నవంబరు 11

దేశంలో పారిశ్రామిక శాంతిని నెలకొల్పేందుకు రేవు అధికారులు ప్రభుత్వం నొకయజమానులు హృదయపూర్వకంగా కృషి చేయాలని అఖిల భారత రేవు పనివారల సమాఖ్య అధ్యక్షులు శ్రీ యస్ ఆర్ కులకర్ణి నేడిక్కడ అన్నారు.

రేవు పనివారల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం యజమానులు చిత్తశుద్ధితో కృషి సల్పని పక్షంలో క్రమశిక్షణా నిబంధనావళిని తయారు చేసేందుకు ఏర్పాటుచేయబడిన రేవుల సమావేశం సభ్యులకాల వివ్యక పోవచ్చునని శ్రీ కులకర్ణి పత్రికా ప్రకటన చేస్తూ తెలియజేశారు

రేవు ఫిల్లీలో కేంద్ర కార్మిక శాఖామంత్రి ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొనేందుకు నేటి రాత్రి శ్రీ కులకర్ణి సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ దత్తోతో కలసి ఢిల్లీకి విమానంలో బయలుదేరారు.

పారిశ్రామిక వివాదాల పరిష్కారానికి యజమానులు కార్మికులు అనుసరించవలసిన పద్ధతుల్ని క్రమశిక్షణా నిబంధనావళి సూచిస్తుంది అయితే కార్మికసంఘాలు సక్రమమైన నోటీసు లేనిదే సమ్మె చేయకూడదన్నప్పుడు యజమానులుకూడా లాకౌట్‌ను కార్మికుల తగ్గింపును కార్మిక సంఘాలతో సంప్రదించకుండా ప్రకటించకూడదు అని శ్రీ కులకర్ణి తన ప్రకటనలో పేర్కొన్నారు.

ఐ యన్ టి యు సి ఎఐటి యు సి హెచ్ యమ్ యస్ యు టి యు సి సంఘాలు అంగీకరించినప్పటికీ క్రమ శిక్షణా నిబంధనావళికి రేవు అధికారులు సవరణలను ప్రతిపాదించటాన్ని కులకర్ణి విమర్శించారు

బెంగుళూరులో జరిగిన అఖిల భారతకార్మిక మహాసభలో ఆమోదించిన పారిశ్రామిక శాంతి తీర్మాన సమస్యను గురించి నవంబరు 18 న కేంద్ర కార్మికశాఖ మంత్రి శ్రీ డి సంజీవయ్యతో శ్రీ కులకర్ణి చర్చిస్తారు

నేటి సాయంత్రం కలకత్తాలో కిడర్‌పూర్ వద్ద జరిగిన రేవు కార్మికుల సభలో ప్రసంగిస్తూ కొంది సంవత్సరాలుగా పరిష్కరించబడని స్థానిక కార్మిక సమస్యలను సత్వరం పరిష్కరించకపోతే తీవ్రపరిస్థితి ఏర్పడగలదని అన్నారు

బ్రిటన్‌లో ఆదాయపన్ను హెచ్చింపు

లేబర్ పార్టీ బడ్జెట్

లండన్ నవంబరు 11

బ్రిటిష్

ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ పంచాయతీ పాలన; ప్రస్తుత చట్టంలోని లోటుపాట్లు, చిక్కులు

1964 జూలై మొదటివారం నుండి నూతన గ్రామస్వపరిపాలన పంచాయతీ లేర్పడి పని చేస్తూ వున్నాయి. ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీల చట్టం - 1964 అనే నూతన చట్టంవలన ఈపరిపాలన సాగించబడుతూవుంది. పంచాయతీ రాజ్యపరిపాలన పొందుతున్న అభివృద్ధిని గాంచి ఓర్వలేనివాళ్ళు ఓర్వలేకుండుగాను, అభివృద్ధిని కాస్తా అరగింపచేసి జీర్ణించుటనే శక్తిగల వాళ్ళు తదనుకూలంగాను మాట్లాడుతున్నారు. ఈ చట్టం వలన ఎన్నో ఆత్మకమగు మార్పులు తీసుకొని రాబడినవని కొందరంటున్నారు. ప్రపంచపరిధి నిర్వహణలో కొన్ని సందర్భాలలో పక్షపాతం, ముఖతత్వం, అవినీతి ప్రబలినవికనుక పంచాయతీలకు ఎక్కువ అధికారాలు ఇవ్వరాదని వాదన గూడా వుంది. ఇలావాదించేవారుచు అతిశయోక్తులు పూనుకొని విమర్శిస్తున్నారు. వీరి ధోరణిని విజ్ఞులు అరికట్టాలి అనే హితబోధలు వింటున్నాము.

విదేశీయులహయాములో ప్రభుత్వాధికారం కేంద్రీకృతం గావడంవలన కాలక్రమేణా పంచాయతీలు నామమాత్రావశిష్టములై గ్రామ సీమల అభ్యుదయానికి యితోధికసేవ చేయడానికి బదులుగా పుష్కోయలకు నివాస నిలయాలలో, ప్రక్కతాళం వేయుటలో పరస్పరాలిని వేళంతో పనిచేస్తూ వచ్చిన మాట వాస్తవం కాదనడానికి వీలులేదు అని కమ్యూనిటీ డెవలప్‌మెంటు పంచాయతీరాజ్ మంత్రి శ్రీ నిజలింగప్ప గారంటున్నారు. లోకోక్తిన్న 'కొద్దివాళ్ల కొద్దిగా అంటుంటారు పెద్ద బాబ్బ పెద్దగానదేశీయుల పాలనదాకాపోతారు' అన్నట్లు స్వదేశీయుల పాలనలో జరిగే దానికి నిదర్శనములే నేరమంటారు. నేటి పంచాయతీ పరిపాలనా విధానమును గూర్చి పొగడ్తలతో ప్రజలను భ్రమింపచేయడం కష్టం. లోకం కోడై కూసే దానిని కప్పిపెట్టాలను కోవడం కష్టాన్నే బూసి చేయడమవుతుంది. గ్రామ సీమలలో అడుగుపెట్టి కళ్లు విప్పి చూస్తే కావణాసుదని కాష్ఠంలాగ అరని చిచ్చులు గల గ్రామ పంచాయతీలు కన్పిస్తాయి. ముఖతత్వముతో, అధికార అహంభావములతో కక్షలు పెంచుకొని కొట్లాటలు, బూసీలతో పంచాయతీపాలనే కోర్టుల పాలయ్యే దృశ్యములు గోదరిస్తాయి. పాలకవర్గ ముఖాలు చెందిన బాళ్ళ చేతులలో వుండే పంచాయతీలు అభివృద్ధి కార్యక్రమములకు నోచుకోక, అన్నిటా అధికారుల జోక్యంతో అవస్థలపాలే పుట్టాలు కర్చన మిస్తాయి. చట్టాలలో పెద్దల ప్రకటనలలో కన్పించిన మంచియెంతో కున్నతివ్వుగా అధికారుల అభివృద్ధి విరోధక చర్యలుగా మారుతాయి.

పంచాయతీ సమితి ఎన్నికలను ప్రత్యక్షముగా జరుపమని పరోక్ష ఎన్నికల పద్ధతి వలన గ్రామ జీవితాలే నాశనమవుతున్నాయని ప్రతిపక్షాలన్నీ ఏకకంఠముతో యెలుగెత్తి చాటాయి. సోదాహరణములతో చూపెట్టాయి. కె వి టి దాని ముందు కంఠమూసినట్లయింది పల్లెలమీద బండిపలె తమ నిండ్యాలలో చట్టం చేశారు. అధికార కేంద్రీకరణతో తమ ఆస్తులను అదుకోవడంతప్ప యీ నూతన చట్టంవలన సామాన్య ప్రజలకు జరిగే మేలు శూన్యం.

జరిగే అభివృద్ధిలంతా సామాన్య విధానాలెక్కలంటే, గ్రామపంచాయతీ పరిపాలనలో పాలకవర్గ ముఖా అధికారులు వర్గరాల జోక్యంలేకుండా దాని మనుగడను దానికే వదలాలి.

వీటన్నిటిని తట్టుకొంటూ మేడో విధంగా పరిపాలన సాగించాలనుకున్నా పంచాయతీ పరిపాలన నిత్యకృత్యములలో అనేక చిక్కులు ముదురుపుతూవున్నాయి. వీటినిబట్టి చూస్తే పంచాయతీల కివ్వబడిన సర్వాధికారాలు "నేలబీరకాయ" లాగా వుంటాయి ఏవిషయములో గూడా పంచాయతీ దానంతట అదిగా యేదీ చేయగలిగిన పరిస్థితులు మృగ్యమవుతున్నాయి.

అసమగ్రమైన చట్టం

మద్రాసు పంచాయతీచట్టం (1950) ఆంధ్ర గ్రామ పంచాయతీచట్టం (1958) హైదరాబాద్ గ్రామ పంచాయతీలచట్టం (1959) లనే శాసనత్రయములు యింతవరకు ఆంధ్రప్రదేశ్ నుపరిపాలించాయి రాష్ట్రీకరణకు శ్రీకారపరిపాలనా విధానములందలి తలంపుతో ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయతీలచటం(1964)ను రూపొందించారు అలా చేయుటలో యెవరికి యెలాంటి ఆక్షేపణలేదు ఒకే పరిపాలనకు లోనైన చట్టమును అధికారులకొరకటి పంచాయతీల కొరకటిగా విభజించడం అధికార కేంద్రీకరణ సూత్రమునకు నాంది కాగలదు. గ్రామ పంచాయతీల పరిపాలనను తెగపొగడుతూ సర్పంచ్‌ను మరుటమే లేని రాజుగా అకారానికి యెత్తుగా అమరుటం కాస్త అధికారుల చేతిలో పెట్టి మొత్తం పవ్యమవిపించుకోడు పంచాయతీ పరిపాలనకు సంబంధించిన పూర్తి విషయాలు చట్టంలో లేక పోవుట వలన అసమగ్రమైన చట్టముతో పరిపాలన చేయుట కష్టమగుట వలన అధికారుల ప్రాబల్యం కొరకు అర్రులుచాచవలసివస్తుంది స్వశక్తితో పరిపాలన సాగించే అవకాశాలు దూరమవుతున్నాయి. దీపముండగానే యిల్లు తక్క బెట్టు కోవాలనే సూత్రం పై మంది క్రిందవరకు శిలాశాసనమగా అమలులో వున్నది. గనుక, పంచాయతీ నిధులంటే మంచినీళ్ళకన్నా తేలికగా తయారైయున్నందు వలన, అధికారు లిద్దెడి సంపోలకు పీటలు ముట్టచెప్పవలసి వస్తున్నది. తాను చేసిన పనుల పట్ల యే యే అధికారులు యేది యెట్లాచేస్తారో తాను చేసినవని తప్పో, ఒప్పో తెలుసుకొనే స్వశక్తి సర్పంచ్‌కు కుండాలంటే సమగ్రమైన చట్టం పంచాయతీల కుండాలి. ప్రజాప్రతినిధి గౌరవనీయురా అయినట్టి "సర్పంచ్ మతీతపుర్యాళ్ళ కొరకు పనిచేసే అధికారుల దయా దాక్షిణ్యములకు వదలివేయడము తుంచిదిగా కోదదు.

జి. ఓ. ల రూపంలో చట్టానికే సవరణలు

అమ్మిటికన్నా మరో ప్రమాదమేమిటంటే, చట్టాలు తయారైన తర్వాత వాటిపై అనేక ఎమెండుమెంట్సు జి. ఓ. ల రూపములో ఆయన మెంబరే గ్రామహరిలో అద్దె వస్తుంటాయి. వాటిని గ్రామపంచాయతీలపు పంపే అంచాయతీలేదు. అలాంటివన్నీ అధికారుల హస్తాలలో పుటాయి. రోగా వున్న మూడు చట్టాలపై యెన్నో ఎమెండుమెంట్సు జరిగాయి. జి. ఓ. ల రూపములో అయా అసెంబ్లీలలో వున్నాయి. నూతన చట్టం తెచ్చే ఉద్దేశం వాటిని చట్టంలో చేర్చాలి లేదా అవసరమైన రద్దు అయినట్లుగా ప్రకటించాలి అలా చేయక జి. ఓ. ల దారి జి. ఓ. ల చట్టాలదారి చట్టాలకు పురి చట్టాలుచేస్తే అని సమగ్రమైన చట్టాలనిపించుకోవు. చట్టంలో చేర్చక సజీవ రూపంలో పంచాయతీ పాలనకు వనికి వచ్చే జి. ఓ. ల నన్నిటిని గ్రామ పంచాయతీలకు పంపాలి కొరగా రూపొందడంతోయే వ. ఓ. ల అధికారులకే పరిమితంచేయక గ్రామ సీమలు చేసినటుల చూడాలి అలాజరుగితే

శ్రీ మంచాల నరసింహారావు

నాడు పంచాయతీ పరిపాలన అధికారుల దయా దాక్షిణ్యములపై ఆధారపడి చేయవలసివస్తుంది. పంచాయతీ పరిపాలన ప్రజాప్రతినిధిగా గుర్తించాలంటే పరిపాలనా విధానపు విధులన్నిటిని గ్రామ పంచాయతీలకు పరవరా చేయాలి

సర్పంచ్

గ్రామ జీవితంలో నిత్యం వుత్పన్నమయ్యే ఒడుదుకులను తట్టుకొని గ్రామసీమల పరిపాలన సాగించగల సర్పంచ్‌కు నేటిపరిపాలనా విధానములో యితరులపై ఆధారపడి పనిచేయడం తప్ప యేలాంటి అధికారాలులేవు శేషలం తన పంచాయతీద్వారా తీర్మానాలు చేయించి వాటి నకళ్ళు తీసి పై అధికారులకు పంపిస్తే చాకిరీ తప్ప మరో అధికారమేదీలేదు. కనీసం చట్టాలకు వచ్చే యెమెండుమెంట్సు జి. ఓ. లను తెలుసుకోగల జ్ఞానం లేనివారుగా ప్రజలుప్రస్తుతం వున్నారు ఏ కొద్దిపాటి పని చేసినా పై అధికారుల ఆమోదముద్ర పడుతుందో లేదో నన్న నిత్యశంకతో సర్పంచ్ (అధ్యక్షుడు) వుండవలసి వస్తున్నది.

పంచాయతీ ఆఫీసు

పంచాయతీ ఆఫీసు భవనమునుగూర్చి గతంలోవున్న మూడు చట్టాలలోగాని తనాదు అమలులోవున్న ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయతీ చట్టంలోగాని యేలాటి నిర్వచనాలులేవు గ్రామములో యే ప్రాంతపువాసు ప్రాపెడెంటుగా యెన్నికైతే ఆ ప్రాంతములో తన కనుకూలమైనచోటికి మార్చుకోవడం తరచుగా జరుగుతూ వుంటుంది. కొందరు తమ పదవీ కాలములో గ్రామాలను బాగుచేసింది లేకపోయినా, తన ప్రాంతములో తన ఆస్తుల వలంలో అధివుపురువిరచితైనా, బయటనుండైనా సరకు చేయక పంచాయతీ నిధులనుండి ఆఫీసు భవనాలు కట్టించుకొని తమపేర్లు చిరస్థాయిగా వుండునట్లు వాటిపై చెక్కించుకోవడం కద్దు ఈలాంటి ఆఫీసుభవనము లేనిచోట ఆఫీసులు పెట్టుకొనే విషయమై చట్టాలలో లేనిది తెరిపే జి. ఓ. లు వున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లోకల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ జి. ఓ. యం యస్ నెం 1280-ఎల్ ఏ/28-7-1957 తో ఒక యెమెండుమెంటును జారీచేశారు పార్యమగునంతవరకు గ్రామ కూడలిలో అన్నికులాలు, తెగలు చేర వీలైన చోట వుండాలని, 3/4 వంతు పంచాయతీ మెజారిటీతో తీర్మానంచేసి జిల్లాపంచాయతీ ఆఫీసు అనుమతి పొందాలని ప్రెసిడెంటు, వైస్‌ప్రెసిడెంటు, మెంబర్ల యిళ్ళలోను, వారి బంధువుల యిళ్ళలోను వుండగూడదని పై జి. ఓ. లోవుంది మిగతా విషయాలుఅలావున్నా ప్రెసిడెంటు వైస్‌ప్రెసిడెంటు మెంబర్లను దువుల యిళ్ళల్లో వుండగూడదంటే. కొన్ని గ్రామాలలో ఆఫీసులుపెట్టే యిళ్ళే వుండవేమో! ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్లానింగు అండ్ అడ్మినిస్ట్రేషన్‌శాఖ జి. ఓ. యం. యస్ నెం 747 ఏ ఎల్ ఏ/9-5-1961 లో ఆఫీసు మార్పు విషయమై మరియొక ఎమెండ్ మెంటును జారీచేశారు. పంచాయతీసత్యాల సంఖ్యలో 3/4 వంతు మెజారిటీ వుండాలనే నిబంధన దీనివలన సడలిపోయింది పంచాయతీ తీర్మానము ప్రకారం పంచాయతీ ఆఫీసరు అనుమతి వుంటే మార్చుకోవచ్చునని దీనిలోవుంది.

జి.ఓ.లే చట్టంగామారి కూర్చున్న దుస్థితి

ఈలాంటి జి. ఓ. లు యెన్నో సజీవంగా ఆఫీసులలో వుంది, నూతన చట్టమే తయారు యెవరైనా మార్చ ప్రయత్నం చేస్తే చిక్కులు పడవలసి వస్తుంది ఈలాంటి జి. వో. ల కాపీలు కావాలనుకొన్నా సామాన్యులకుఅందు బాటులో వుండవు. పాలకవర్గ పార్టీలకైతే యీలాంటివి సులువుగా లభ్యమవుతాయి తమ ప్రత్యర్థుల ఆటలను అరికట్టుటకు ఆయుధాలుగా వినియోగపడుతూ వుంటాయి జి. ఓ. లు చట్టాలు యేవి యెలావున్నా యెవరు పంచాయతీ అధికారం చేపట్టినా, పంచాయతీ రికార్డులన్నిటిని దాచి కాపాడవలసిన బాధ్యత సర్పంచ్‌దై యున్నది వరమసత్యం తమకు అనుకూలగానిచోట తమ వ్యతిరేకులమధ్య ఆఫీసువుంచి పరిపాలన సుయత్నం కష్టం. సర్పంచ్‌కి పర్యాధికారాలు లేక పోవుటవలన స్వల్పవిషయములోగూడా అధికారుల అనుమతులపై ఆధారపడుటవలన అనేక చిక్కులకు దారితీసి పంచాయతీ పరిపాలనే స్తంభింపిపోయే పరిస్థితులు గలుగుతాయి. అందుకికి ఒకే సూత్రం అమలులో పెట్టే అధికారులు పే యిబ్బంది వుండదు.

కశెవరం (తెనాలి తాలూకా - గుంటూరు జిల్లా) గ్రామపంచాయతీ ఆఫీసు గత మొనిమిది సంవత్సరాలనుండి ఒక మెంబరు యింట్లోని చిన్న భాగములో వుంటున్నది. మిగతాభాగం మెంబరు కాపురం అద్దె నెలకు 12 రూపాయలు గ్రామకూడలిగాను ప్రస్తుతం గూడ ఆయన మెంబరే గ్రామహరిలో అద్దె కక్కువలో 14½ రూపాయలున్నవి చోటికి క్రొత్త సర్పంచ్ మార్చాలని పంచాయతీ తీర్మానం చేయించి జిల్లా పంచాయతీ ఆఫీసరుకు పంపాలు బహుశః యేడువుపాటుతో గావచ్చు జిల్లా పంచాయతీ ఆఫీసరు యస్ డిస్ నెం 15003/64 27-8-64 లో మార్పుకో వచ్చునని ఆజ్ఞలు యిచ్చారు ఓడిపోయిన పాలకవర్గ పార్టీకి వచ్చివెల్కాయ తిన్నట్లయింది తమ అధికారబలం పుమోగించారు అధికారులు అండదండలతో ఆఫీసు నెం. 15659/64 8/1 1-9-64తో ఆఫీసును మార్చుట అనునది ఆర్డరును సృష్టి చాట విచ్ఛిత్రమేమిటంటే ఒక ఆఫీసునుండి మార్చు కోవచ్చునన్న ఆర్డరు పోస్టులోను మార్చుగూడదనే ఆర్డరు జీవులోను

పన్నులు - లిమిటేషను

పన్నులు వేయడంలో పంచాయతీలో రకరకాలుగా వుంటుంది స్వప్రయోజనాలు ఒక తీరు పరపక్షంపట్ల మరోతీరు జరుగుతూ వుంటుంది. వేసిన పన్నులు సూటికి నూరు పాళ్ళు వసూలయ్యే పంచాయతీలను వ్రేళ్ళ మీద లెక్కబెట్టాలి కలుషితమైన పంచాయతీ పరిపాలనా జీవితంలో పన్నులు వసూలు చేయడం పెద్ద సమస్యగా తయారైంది. అధికారం కాళ్ళతంగా అంటిపెటుకొని వుండాలనే మహా ఉత్సాహం కొంచ రుంటాయి అలాంటివారు యెవరిని గట్టిగా అడిగితే మళ్ళీ యెలెక్షన్‌లో తనగతి యేమిటోనన్న భయంతో పన్నుల వసూలవట్ల ముఖవంగా వుంటారు తనవారిని వదలి యెదుటివారిపై విరుచుకుపడే వారు మరికొందరు తన వాళ్ళు రావిచోట పన్నులు యెట్లా వసూలు చేస్తారో చూద్దామనే సందర్భాలూ కొన్ని అప్పిలకి కొన్ని చోట్ల పన్నుల బాకీలు కున్న తిప్పలు గా నిలబడి యుంటాయి పరిపాలనా వ్యవహారాలలో నిత్యం పెత్తనం చెలాయించే అధికారులు, పన్నుల వసూలు తమకు పట్టనట్లుగా వుంటారు అప్పీ అమర్చిన తర్వాత అయ్యవార్లు హస్తాలు వేస్తుంటారు పంచాయతీ పన్నుల విషయంలో పాల్గొనమని యే చట్టాలలో లేదేమో! రెవెన్యూశాఖలు వసూలు కాకపోతే రెవెన్యూ ఎస్ స్పెక్టరు నుండి, జిల్లా కలెక్టరు వరకు గ్రామాలలోకి దిగుతారు. దాని నిబ్బందికన్నా పంచాయతీ పరిపాలనా నిబ్బంది రెండింతలుండి. ఏ ఒక్కరూ ఏ గ్రామములోకి వచ్చి పన్నుల వసూళ్ళ కార్యక్రమములో పాలొనరు వసూళ్ళు అయిన వాటిలో తమ వాటాల కొరకు యెదురు చూడడం తప్ప యీ నిబ్బందంతా చేస్తున్నదేమిటో తెలియదు.

వ్యక్తిత్వంలేనిపంచాయతీలు

నేటి పంచాయతీలకు వ్యక్తిత్వమేమీలేదు. కేవలం తీర్మానాలు చేసి పై అధికారులకు పంపడమే వాటి వరకు కర్తవ్యంగా మిగిలియున్నది గ్రామ పంచాయతీ మొత్తం పారిభత్యాన్ని కాపాడవలసిన సర్పంచ్ ఒకరికి పంపుపద్దపారిభత్యాన్ని కాపాడలేకు మంచినీటి పంపును (సుమారుదు150లు) చేయాలన్నకర్మ కాండ యెంతో జరపాలి. పంచాయతీ తీర్మానం చేయించి పంపు వేయగల స్థలం యొక్క నెంబరుతోసహా ప్లాను వేయించి ఆరోగ్యశాఖ వారికి పంపాలి వారు వచ్చి పంపు చేసే స్థలం నుండి వీధులోయే మారాలు వగైరా అన్వేషించి ఆరోగ్యవగైరాలకు భంగంలేదని నిర్ధారణచేసి ఆమోద ముద్ర వేయాలి తర్వాత ఓపరు పీరియరు సూపరువైజరు యెనిమేట్లు అప్రూవ్‌మేట్లకు తిప్పి పంచాయతీ ఆమోదం పనిచేయడానికివర్కిమన్, కోటేషన్లు వగైరా బోలెడు తతంగం జరగాలి ఎంపుగుకార్యాలు త్రవ్వకాలంటే పంచాయతీ తీర్మానంలో త్రవ్వకాలు మొదలిడి పూర్తి పూర్తియైంచి పైవారి పర్యవేక్షణక్రింద కొలతలు జరిగి యెస్టిమేట్లు తయారై తిరిగి పంచాయతీ సమావేశంలో ఆమోదం పొందాలి అంతవరకు త్రవ్విన కూలీలకో సర్పంచ్ అవస్థలు పడవలసినదే! దేనికైనా కావలసిన వాటిని పెంచాలంటే రోజుకు రూపాయి హెచ్చునే యివ్వాలి ఆహాపాయకు గ్రామాలలో కూలీలు దొరకని భాధలు సర్పంచ్‌గారికే వాస్తవమగా వసులుచేయువారికిమాత్రమే అవస్థలు మరోంకి పంచాయతీ విధులలో ఒకవంకు పంచాయతీకి రెండువంకులు యితరాత్రాస్వాహా అయ్యే పద్ధతులలో యే యిబ్బందులు లేవు చిన్న చిన్న ఖర్చులలోనే యెన్నో చిక్కులు యేర్పడుతుంటే పెద్దవాటి విషయం చెప్పనవసర లేదు

ఇక పంచాయతీ సమితి, పరిషత్తు ప్రభుత్వములనుండి సహాయం పొందాలంటే వాటి యందు పలుకుబడి సంపాదించాలి వారి వారి చెప్పుచేతల్లో మెలిగేవారై యుండాలి. అలాంటి నిక్కువ పొందాలన్నా కొన్ని గ్రామాలకు సాధ్యపడదు. గ్రామస్థులు పంచాయతీలు తమ వాటాలను యిస్తేనే పైవాటినుండి గ్రాంటులు పొందుటకు అవకాశము కలిగి గ్రామకక్షలతో మునిగిపోతే గ్రామాలలో గ్రామస్థులనుండి చందాలు వసూళ్లచేయడం కష్టం ఒకపక్షంవారు సర్పంచ్ అయితే మరుపక్షంవారు యివ్వడు అన్ని హంగులు కలవారికి నేటి పంచాయతీపాలనలో స్థానముంది. సామాన్యులు పరిపాలించి ప్రజలకు మేలుచేయడం కష్టం. గ్రామపంచాయతీల సర్పంచ్‌లలో సమితి యెన్నికలు జరుగునంతకాలం - పాలకవర్గ పార్టీకి ముద్దు పిల్లలుగా అధికారులు తయారై యున్నంత కాలం, పన్నుల వసూళ్ళలో పైవారి చొరవ పంచాయతీ అభివృద్ధి కార్యక్రమములకు కావలసిన సహాయ సహకారములు లేనంతవరకూ గ్రామ పరిపాలనను మాటలలోగాక ఆచరణలో ప్రజా పరిపాలనగా, దాని ఆధ్యక్షుని ప్రజా ప్రతినిధిగా గుర్తించనంతవరకు గ్రామ సీమలు బాగుపడతాయని భ్రమించడం వెర్రితనమవుతుంది ఇప్పటికున్న అధికారులు దాదాపన్నట్లుగా మూడుగ్రామాలకు కలసి ఎగ్జిక్యూటీవుఆఫీసరును నేర్పారట! కొన్ని గ్రామాలకు ఒక న్యాయపంచాయతీ యేర్పాటు అవుతుంటట! గ్రామాల అభివృద్ధిని రెండు చేతులా దావుకుంటున్న ప్రజలు, యింకెంతగానో దావుకొనే రోజులు చూడబోతున్నారు - వాటినిగూడా యీ కళ్ళతోనే చూద్దాం.

చిలకలూరిపేట లలిత కళాసమితి

చిలకలూరిపేట శ్రీ లలిత కళాసమితివారు 6 వ తేదీ సాయంత్రం తమ కార్యాలయ ప్రారంభోత్సవము చేసినారు స్థానిక నాదస్వర స్వర విద్వాంసులు శ్రీ షేక్ దినపీరుసాహెబ్ గారు కళాసమితి జండా ప్రతిష్ఠానమను కార్యాలయ ప్రారంభమును శ్రీ యం. సోమనాథ్ (ఆర్డు డై రెక్టరు మద్రాసు)గారు జరిపారు.

నర్సీపట్నంలో బియ్యం కరువు

నర్సీపట్నం నవంబరు 11

మార్కెట్‌లో బియ్యం దొరకక నర్సీపట్నములో గత మూడు రోజులుగా ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారు ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన దొక డిపోలో తిను టకు యోగ్యంకాని బియ్యం పప్పులు చేస్తున్నారు అటు ప్రజలేటు వర్తకుల వద్ద బియ్యం లేక, అటు దొర డిపోలో బియ్యం తినలేక ప్రజలు నానా యిబ్బంది పడవలసి వచ్చుచున్నది ముఖ్యంగా పుద్యోగులు, లాయర్లు, టీచర్లు తదితర మధ్యతరగతి ప్రజలు అందోళన చెందుతున్నారు

వాయల్పాడు తాశీల్దార్‌కు కలికిరి ప్రజల విజ్ఞప్తి

కలికిరి నవంబరు 10

తమ గ్రామంలో తిండిగింజలకు పడుతున్న యిబ్బందులను తెలుపుతూ చిత్తూరుజిల్లా వాయల్పాడు తాశీల్దార్‌కు కలికిరి పంచాయతీ ప్రజలు ఇటీవల ఒక మెమొరాండం ఇచ్చారు

ప్రదేశ్ నాయీబ్రాహ్మణ మహాసభల సన్నాహం

విజయనగరం, నవంబరు 10

నిఖిల శ్రీకాకుళంజిలా నాయీబ్రాహ్మణ సంఘముల యాజమాన్యమున వచ్చే జనవరి 28 29 తేదీలలో విజయనగరంలో, ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ సంఘ పథకాలతో పాటు ఈ రెండు జిల్లాల మహా సభలను జరుగనున్నవి ఆసభలలో రెండు జిలాంకును చేరు రూ 10 లు చొప్పున 5 స్థిరకంటే హెచ్చు కట్టకుండా వుండే విధంగనపై ఒక సహకార సంఘం పెట్టుకొనుటకు సన్నాహాలు జరుగుతున్నవి.

కరీంనగరం రిక్షా కార్మిక సంఘం

కరీంనగరం నవంబరు 10

కరీంనగరం పట్టణంలో రిక్షా కార్మికుల ఆవరణాడి సమావేశం డాక్టర్ వెంకటరామారావుగారి అధ్యక్షతన మొన్న జరిగింది. ప్రస్తుతం మూడుచోకడుకాణాలలోఅమ్ముతున్న బియ్యం పీడిత ప్రజాసీకాన్ని అందరాదులో లేవని రోజుకొక కిలో బియ్యం పీడితవర్గాలకు చెందిన రిక్షా కార్మికులకు, మున్సిపల్ కార్మికులకు లభించడం లేదని కొత్త చట్టాలు జరగడం కొంత వున్నతవర్గాలే కాకేయబడు జరుగుతున్నది. కాబట్టి అట్టి చౌకబియ్యాన్ని పీడిత వర్గాలకు చెందిన క్రింద వర్గాలకు కోపిడోపైన లభించేటట్లు చూడలని తీర్మానించారు పట్టణంలో రిక్షా లాగుటకు తగిన ఏర్పాట్లు లేవు వాటి కొరకు రిక్షా స్టాండులను ప్రదేశాల్లో యేర్పాటుచేయాలని తీర్మానించారు. తదుపరి ఎన్నికలు జరిగి జాతి వెంకట రామారావుగారు ధిర్యక్షులుగా, శ్రీ గంగారాం గారు ఉపాధ్యక్షులుగా శ్రీ బిలీల్ ప్రధాన కార్యదర్శిగా నలుగురు రిక్షాకార్మికులు సహాయ కార్యదర్శులుగా యెన్నుకోబడ్డారు. ఆ పిదప రిక్షాకార్మికులు పెద్ద ఊరేగింపు జరిగింది వందలాది రిక్షాలు ప్రదర్శనలో పాల్గొన్నాయి. కరీంనగర్ చరిత్రలో ఇటువంటిది ఇదివరకు లేదు. (వి. వి.)

సహకార సప్తాహం

రాజమండ్రి, నవంబరు 12

42 వ జాతీయ సహకార సప్తాహోత్సవ సందర్భంగా నేటి సాయంత్రం రాజమండ్రి అల్యూమినియం వర్కర్స్ కో - ఆపరేటివ్ ఫ్యాక్టరీలో పొడు పు దినాన్ని పురస్కరించుకొని ఒక సభ జరిగింది దానికి రాజమండ్రి కో - ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్సు అధ్యక్షులు శ్రీ దాసరి వుదయరాజు అధ్యక్షత వహించారు. కార్మికులు తమ ఆదాయం ఎంత తక్కువైనా రోజూ కనీసం ఇరవై పైసలైనా పొదుపు చేయాలి. సహకార పద్ధతిపై చిట్ ఫండు స్కీము అమలు జరిపితే కార్మికులకు లో ఎలా వుంటుందో ప్రయోగాత్మకంగా పరిశీలించి మూడాలి కార్మికులు ఐక్యమత్యంతో సహకారంతో శ్రీ ప్రకాశరావుదారి నాయకత్వాన ఈ అల్యూమినియం ఫ్యాక్టరీనిసమర్థవంతంగా నడుపుకుంటూన్నందుకు కార్మికులను అభినందిస్తున్నాను అన్నారాయన.

రాజమండ్రి సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షులు శ్రీ తవ్వల వీరాస్వామి సహకార పతాకను ఎగురవేశారు.

ఫ్యాక్టరీ అధ్యక్షులు శ్రీ చిట్టూరి ప్రభాకర చౌదరి స్వాగతం చెప్పారు

కో ఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ వై అన్నపూర్ణరావు పలువురు మాట్లాడారు.

ప్రముఖ సందేశాలను పలువురు చదివారు.

శ్రీ చిట్టూరి ప్రభాకర చౌదరి ప్రసంగిస్తూ ప్రజల చొరవ తీసుకొని సహకారంతో ఐకమత్యంతో సమాజ లాభం కోసం సమిష్టిగా ఆలోచించడమూ ఈ ఉద్యమంలోని అధికార అనధికారులలో నిజాయితీ చిత్తశుద్ధి లక్ష్యశుద్ధిలగివుండటంలో చాలా అవశ్యకమన్నారు ప్రతి రాజకీయ కార్యకర్త ఈ పుద్యమంలో ఎక్కువ ప్రద్దాపక్షులను కలిగివుండడం సోషలిస్టు సహకారవ్యవస్థకు చాలా అవసరమన్నారు

అనంతరం తేనీటివిందు జరిగింది ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీ మోటుపల్లి శ్రీరామమూర్తి వందన సమర్పణ చేశారు (వి.వి)

కొత్తపేట, నవంబరు 9

కోనసీమలోని పెద్దఫైర్లలో కొబ్బర్లంక ఒకటి ఈ రేవు కోనసీమకు ముఖద్వారం వంటిది ప్రతిరోజూ దాదాపు వెయ్యిమంది ఈ రేవుగుండా రాకపోకలు సాగిస్తుంటారు ఇంతటి ప్రాముఖ్యతవున్నా, ప్రయాణీకులకు ఇక్కడ సరైన సౌకర్యాలు శూన్యం ముఖ్యముగా, బస్సులు ఆగవలసినవి లాంచీరేవులో గాని ప్రయాణీకులు విశ్రాంతి తీసుకొనుటకు తగిన వసతులు లేవు. నామమాత్రంగా కొలుగు సిమెంటు బెంచీలు వున్నా అవి విరిగిపోయిన కారణంగా ఎవరూ వాడరు. ఒప్పు, లాంచీలకై వేచిఉండే ప్రయాణీకులకు చాలా అవస్థగా వుంది. (వి.వి.)

టెక్నికల్ టీచర్ సర్టిఫికేట్ పరీక్షల ప్రశ్నా పత్రం స్థితి

ఏలూరు, నవంబరు 10

ఏలూరునుండి శ్రీ సి. కనకయ్య బి ఏ, ఎల్ ఎల్ బి గారు ఇలా వ్రాస్తున్నారు

ఈ సంవత్సరము టి టి సి పరీక్షలలోని డ్రాయింగు ఉపాధ్యాయ విద్యార్థులకు స్పెషల్ మెథడ్సు ప్రశ్నా పత్రము చాలా ఆలస్యముగా కలిగి చినది పెక్నికల్‌బోర్డు వారు యిచ్చిన ప్రశ్నాపత్రము డ్రాయింగు అభ్యర్థులను చాలా తికమకలు పెట్టు టలో వారి యుద్దేశ మేమనవచ్చునో తెలియకున్నది. ఆ ప్రశ్నా పత్రపు కాలవ్యవధి 30 నిమిషము లలోనే ఆ తికమకలకు తట్టుకొని కృతార్థులైనవారికి సామర్థ్యము గలదనుట లేక అందువలన కంగారు పడి వ్రాయనిచో సామర్థ్యము లేదనుట సమంజసము కాదేమో ఉపాధ్యాయ విద్యార్థులకు శిక్షణ కాలమున బోధించు భాష తెలుగు భాష సమాధాన పత్రములుకూడా తెలుగులోనే ప్రశ్నపత్రము కూడా తెలుగులోనే వ్రాయబడవలసి వున్నవి అభ్యర్థులకు అర్థమగునట్లు. విషయములు వారు గ్రహించి గలుగునట్లు యిచ్చి యుండ వలసినది. అది ఒక విధానము.

ఈ టి టి సి. కి వచ్చు విద్యార్థులలో అధిక సంఖ్యాకులు మూడవ ఫారము దదివిన వారు. తక్కినవారు ఎస్ ఎస్, ఎల్ సి వరకు చదివినవారు అయివున్నారు అట్టి వారికి పెక్నికల్‌బోర్డువారు 30 నిమిషముల కాలమునకుపాయిన్ లేకుండా ఇచ్చిన రెండు ప్రశ్నలలో మొదటిప్రశ్న పాఠ్యక్రమసూచికను గూర్చినదియు రెండవప్రశ్నలో ఎచి సి డి అను నాలు ఉపప్రశ్నలునూ గలవు. ఆ కాలమున ఈ రెండు ప్రశ్నలకు అభ్యర్థులు సమానమగు సమాధానము వ్రాయవలసి యున్నది ఆ ప్రశ్నలిని

వ్రాతబల్ల నుండి మొదలిడి మాడల్ డ్రాయింగ్ అబ్జెక్ట్ డ్రాయింగ్ నేర్పుటకు కావలసిన సరియైన విధానము నలుబది ఐదు నిమిషముల డ్రాయింగ్ తరగతికి కావలసిన పాఠములు వ్యాఖ్యాను తయారు చేయుము ఈ క్రింది వస్తువుల చిత్రములు విస్తరణమును క్రమ క్రమములో ఎట్లు బోధపరతుచో వివరిచుము

(1) ఒక గాగ్లెటు (A goggilet)
(2) ఒక డాగ్ (A dog)

(ii) రంగులు ఎట్లు తయారు చేయుచుడు.

ప్రశ్నావళియో యిచ్చిన రెండుప్రశ్నలలోని మొదటి ప్రశ్న విభిన్న వ్రాయ వలసినదై యున్నది మొదటి ప్రశ్నకు పై విచ్చిన వస్తువులు కలిసి ఒక పాఠ్యక్రమ సూచికను అభ్యర్థులు వ్రాయవలసి యున్నది. దానికి కనీసము 30 నిమిషముల కాలము పట్టును ఆ ప్రశ్నకు తెలుగు అనువాదము సరిగా చేయలేదు అవస్తువులు ఇట్లు (1) కూజా (2) కుక్క అని అవు తెలుగులో స్పష్టముగా వ్రాయక, ఒక గాగ్లెటు ఒకడాగ్ అని ఇంగ్లీషు మాటలనే తెలుగులో వ్రాసిరి

గాగ్లెటు అనగానేమో అభ్యర్థులకు తెలియక కొందరును, తెలిసిననూ సందిగ్ధపడి అధిక సంఖ్యాకులు సమాధాన పత్రములలో వ్రాయ లేదు. ప్రశ్నాపత్రములోని తెలుగు అనువాదము సరిగా యున్నట్లయితే అభ్యర్థులకు (విద్యార్థులకు) అసలు విషయము అర్థమగునుగాన ఎందరో వ్రాయగల్గెడివారు, వ్రాసిన వారికైనను చాలాకాలం అతికమకలతోనే వృధా అయిపోయినది తర్వాత రెండవ ప్రశ్నలోని ఉపప్రశ్న 2 (ii) రంగుల నెట్లు తయారుచేయుదురు? అని ఇది రసాయని

రేడియో

శనివారం, నవంబరు 14
శక 1886 ★ కార్తీక 23

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్జ్)

ఉదయం: 6-30 సుప్రభాతం, ప్రసార విశేషాలు 6-40 అం. వా: 6-45 భక్తిరంజని శ్రీ వేంకటేశ్వర సుప్రభాతమ్; 6-55 సూక్తి ముక్తావళి 7-00 తె వా: 7-15 సంకీర్తనం; 7-30 భజన్; 8-0 అం. వా: 8-15 వి రి 8-30 వి. రి: 9-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 మాధ్యమిక పాఠశాలలకు ఉర్దూ 12 15హై వి వలె; 12-30 కార్మికులకు; 1-00 కుటుంబాలు, పెరుగుతున్న పిల్లలకు మాడుతున్న పాంఫిక పద్దతులకు తరిపీదుచేయడం-గోష్ఠి; 1-15 కవితాంజలి- 1-30 స్వరవల్లరి నిలయ విద్యార్థులు; 1-40 హిం. వా: 1-50 తె వా 2-00 వాతావరణ సూచన; 2-10 ఉ వా: 2-20 వందితనెహ్రూ జన్మదిన ప్రత్యేక కార్యక్రమం-ఉ: 3-00 కన్నడం శ్రోతలకు; 3-15 మరాఠీశ్రోతలకు; 3-30 బాలానందం; 4-30 ప్రసార సమాప్తి

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6 05 ప్రాం. వా: 6-15 వస్తుతాంశం హై రి; 6-20 గ్రామస్థులకు 7-00 తె వా: 7-15 గ్రామస్థులకు; 7-30 హైదరాబాద్ వలె; 7-45 హై రిలే; 8-20 ఫిల్మ్ సంగీతం; 8-30 రేడియో స్కూల్ రిలే; 8-45 లలిత సంగీతం; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం వా: 9-15 ఆంగ్లమున, 9-25 విరామ సంగీతం; 9-30 వి రిలే; 10-00 అఖిల భారత సంగీత కార్యక్రమం- వి. రి: 11-00 అం. వా: 10-05 సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)

ఉదయం: 6-30 సుప్రభాతం కార్యక్రమ వివరణ 6-40 అం వా: 6-45 వి. రి 6-56 సూక్తిముక్తావళి; 7-00 తె వా: 7-15 సంకీర్తనం; 7-30 భజన్; 8-0 అం. వా: 8-15 వి రి 8-30 వి. రి: 9-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 మాధ్యమిక పాఠశాలలకు ఉర్దూ 12 15హై వి వలె; 12-30 కార్మికులకు; 1-00 కుటుంబాలు, పెరుగుతున్న పిల్లలకు మాడుతున్న పాంఫిక పద్దతులకు తరిపీదుచేయడం-గోష్ఠి; 1-15 కవితాంజలి- 1-30 స్వరవల్లరి నిలయ విద్యార్థులు; 1-40 హిం. వా: 1-50 తె వా 2-00 వాతావరణ సూచన; 2-10 ఉ వా: 2-20 వందితనెహ్రూ జన్మదిన ప్రత్యేక కార్యక్రమం-ఉ: 3-00 కన్నడం శ్రోతలకు; 3-15 మరాఠీశ్రోతలకు; 3-30 బాలానందం; 4-30 ప్రసార సమాప్తి

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6 05 ప్రాం. వా: 6-15 వస్తుతాంశ ; 6-20 హై వి వలె; 7-00 తె వా: 7-15 హై వి వలె 7-30 ఆంగ్ల ప్రసంగం; 7-45 మన నెహ్రూ; 8-20 నెహ్రూ జన్మదినోత్సవ వందర్భంగా ప్రసంగం-ఉ; 8-30 ఘం రి; 8-45 తూ మాపపుపాట; 8-50 విరామ సంగీతం; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా: 9-15 ఉ వా: 9-30 ఆంగ్ల ప్రసంగం; 10-00 అఖిలభారత సంగీత కార్యక్రమం; 11-00 అం. వా: 11-05 సమాప్తి - జన గణ మన.

హైదరాబాద్ - బి

కడప

285.1 మీ (1180 కిలోహెర్జ్)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోహెర్జ్)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

39.42 మీ (3355 కిలోహెర్జ్)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హై ఎ.వలె; 7-45 సమాప్తి.

49.02 మీ (6120 కిలోహెర్జ్)

8-00 హై ఎ. వలె; 9-00 సమాప్తి.

42.02 మీ (7140 కిలోహెర్జ్)

మధ్యాహ్నము: 11-45 నేత్ర (శ్రీరామకర్ణ: కమెంటరీ; 12-30 హై ఎ. వలె; 2 01 గానసుధ; 2-10 లలిత సంగీతం; 2-30 డి వరోజ; 3-30 హై ఎ.వలె; 4-30 సమాప్తి

సాయంత్రం: 6-00 హై ఎ. వలె; 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-00 తె వా: 7-15 గ్రామస్థులకు; 7-30 హై ఎ. వలె; 8-20 కమెంటరీ; 8-45హై ఎ వలె; 9 15 జానపద గేయాలు; 9-30 హై ఎ. వలె; 11-05 సమాప్తి - జన గణ మన

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోహెర్జ్)
60.98 మీ (4920 కిలోహెర్జ్)

ఉదయం: 6-40 అం. వా: 6-45 మంగళ గానం; 7-00 తె. వా: 7-15 సుప్రభాతమ్ 7-30 వేణువు; 8-00 అం.వా: 8-15 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం: 10 30 నవమణిమాలై 12 10 ప్రసార సమాప్తి

1 00 మ ఎ వలె; 1-30 అం వా: 1-40 సితమంజరి; 1-50 తె వా: 2-00 ప్రసార సమాప్తి

3-30 ముత్తుక్కువియల్; 4 20 చిన్న ఎల్లలకు; 5 00 ప్రసార సమాప్తి

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 అం. వా 6-05 మ ఎ వలె; 6-20 వాతావరణ సూచన స్థానిక ప్రకటనలు ఆంగ్లం 6-30 కార్యక్రమ వివరణ- తమిళం; 6-35 వేణువు 7-00 తె. వా: 7-15 సంగీత మాల; 7-30 ఇదయ అంజలి - ప్రత్యేక కార్యక్రమం - తమిళం: 8-00 వీణ విలయ విద్వాంసుడు 8-15 మాటుతున్న సాంఘిక వ్యవస్థ- చర్చ 2 తమిళం: 8-30 కే ఎన్ దుక్కి శ్రీ వెంకటాచల ; 8-55 ప్రస్తుతాంశం 9-00 అం వా: 9-15 ఆంగ్లమున; 9 30 పాశ్చాత్య సంగీతం; 11-05 సమాప్తి - జన గణ మన.

పంజాబ్ ప్రభుత్వం కేరళకు 50 వేల టన్నుల బియ్యం సరఫరా చేస్తున్నది.

బదిలీలకు అదుపు లేకపోతే విద్యాస్థాయి కేముప్పురావచ్చు

వింజమూరు సమితి ఉపాధ్యాయ సంఘసభలో ప్రాథమికోపాధ్యాయసంఘ కార్యదర్శి హెచ్చరిక

వింజమూరు, నవంబరు 10

వికేంద్రీకృతమైన సమితుల పాలనలో ఉపాధ్యాయుల బదిలీలు వారి పాలిటి గొప్ప మహమ్మారిగా తయారైనాయనీ, వీటిని అదుపులో పెట్టుకొననిచో విద్యాస్థాయి పడిపోయే ప్రమాదం వుందని ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ ఎస్ రామకృష్ణయ్యగారు నెల్లూరుజిల్లా వింజమూరు సమితి ఉపాధ్యాయ సభలో పేర్కొన్నారు

వింజమూరు సమితి ఉపాధ్యాయసంఘ మహాసభ సమితి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి కొండన నాయుడుగారి అధ్యక్షతన జరిగింది

వింజమూరు సమితి ఉదయగిరి వరికుంటపాడు దినకాక సమితుల పునర్వ్యవస్థీకరణ మూలంగా ఏర్పడినది అ దువలన వివిధ ప్రాంతములనుండి ఉపాధ్యాయు లందరు ఈ సమితిలోనికి వచ్చారు

తదుపరి రాష్ట్ర ఉపాధ్యాయ పెడరేషన్ కార్యదర్శి శ్రీ సింగరాజు రామకృష్ణయ్యగారు సభను ప్రారంభిస్తూ మనకు స్వాతంత్ర్యం వచ్చి 17 సంవత్సరాలు గడిచినా ఇంతవరకూ మనం జాతీయ విద్యా విధానాన్ని రూపొందించుకోలేక పోయామన్నారు అందుకనే శ్రీ దౌల్లాగారు నూతన విద్యా విధానాన్ని రూపొందించుటకు నొక కమిటీని నియమించి వున్నారనీ ఆ కమిటి ఎటువంటి విద్యా విధానాన్ని రూపొందించుతుంతో చూడవలసి వుందనీ అన్నారు రోజు రోజుకు పెరిగే ధరలను ప్రస్తావించి ఇప్పుడు ప్రభుత్వం యిచ్చే సహాయానికి ఎక్కడా పొంతనలేకుండా పోయిందనీ ధరలను అదుపులో పెట్టకుండా ఎంత సహాయం చేసినా అది పుచ్చోగులకు ఏ మాత్రం సహాయకారిగావుండదనీ అదిచివరకు ఏదో పెంచినామ. అని మధ్యవర్తదానికే ఉపయోగపడగలదనీ నుడివారు. జిల్లా స్టాఫ్ కౌన్సిల్స్‌లో జిల్లా పరిషత్ కార్యదర్శి జిల్లా విద్యాధికారి సభ్యులుగా నియమితులౌతారు కాని ఆంధ్ర ప్రాంతములోని ఉపాధ్యాయులకు మాత్రం అ దులో ప్రాతినిధ్యం లేకు డా పోవడం కోదనీయమన్నారు ఈ అసంబద్ధాలను తొలగించాలని సమితి స్థాయిలో కూడా స్టాఫ్ కౌన్సిళ్ళను ఏర్పాటుచేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

తదుపరి ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ కె తిప్పాలుగారు జిల్లా ఉ ద్య మా న్ని సమీక్షించారు

ఉదయం జరిగిన ప్రతినిధుల సభను నెల్లూరుజిల్లా టీచర్స్‌గిల్డు కార్యదర్శి శ్రీ కె యన్ సుందరరాజారావుగారు ప్రారంభించారు ప్రతినిధుల సభకు శ్రీ రా మ కృ ష్ణ య్య గారు అధ్యక్షతవహించారు. ఆయన ఫెడరేషన్ సాగించిన కృషిని సమీక్షించారు ప్రతినిధుల సమావేశానికి 200 మంది ఉపాధ్యాయులు హాజరైనారు

ఆ పాయంత్రం శ్రీ కె యన్. సుందరరాజారావుగారి అ ధ్య క్ష త న కాసనమందలి సభ్యులుగా ఎన్నికైన శ్రీ సింగరాజు రామకృష్ణయ్య, సమితి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి కొండపనాయుడు, ఉపాధ్యక్షులు శ్రీ సుంకర వెంకటనరసయ్యగార్లను సమితి ఉపాధ్యాయుల సభకు స మి తి ఉపాధ్యాయ సంఘంవారిని సన్మానించి మెమొరాండం యిచ్చింది.

వింజమూరు సమితి ఉపాధ్యాయసంఘ అర్థనైతికం కమిటీకి అధ్యక్షులుగా శ్రీ యన్ అబ్దుల్‌కాదర్‌ను, ఉపాధ్యక్షులుగా శ్రీ వి. శ్రీనివాసులను, కార్యదర్శిగా శ్రీ టి యానాదయ్యను పోటీకు ఒక సభ్యుడివంతున అర్థనైతికం కమిటీని ఎన్నుకొన్నారు.

నెహ్రూ జయంతికి హైద్రాబాద్‌కళానిలయం వ్యాసరచన పోటీలు

హైద్రాబాద్, నవంబరు 10

శ్రీ జవహర్‌లాల్ జయంతి పురస్కరించుకొని, కళానిలయం సాంస్కృతిక కళా సమితివారు కళాశాలలకు పాఠశాలలకు పోటీలను నిర్వహిం చుచున్నది.

కళాశాల వ్యాసరచన పోటీ - పాఠశాలల వ్యాసరచన పోటీ నవ దరు 15 న న్యూపైన్సు కళాశాలలో 12 30 గంటలనుండి ప్రారంభమ కాగలవు.

ఈ పోటీల విషయము 14 వ తేదీన అదే కాలేజీలో తెలపబడుతుంది. లలిత సంగీతము; 15 న న్యూ పైన్సు కళాశాలలో 11 గంటల నుండి ప్రారంభముకాగలదు (సినీమా పాటలు పాడరాదు) కవితా రచన ;- 13 వ తేదీ లోపున సమితి కార్యాలయమునకు చేరవలెను (నెహ్రూగారి ఆదర్శాలను జీవిత విశేషాలను ఆధారం చేసుకొన్న రచనలు)

నిలయం అడ్రసు ;- 3-4-526 బర్కత్‌పురా హైద్రాబాద్

కలకత్తాలో రొట్టెల రేషనింగ్

నవంబరు 23 నుండి అమలు

కలకత్తా నవంబర్ 10

కలకత్తాలో యీ నెల 23 వ తేదీ నుండి రొట్టెకు రేషనింగ్ ప్రవేశ పెడ్తున్నారు

ఈ విషయాన్ని నట్చను బెంగాల్ ముఖ్యమంత్రి యీ రోజు వెల్లడించారు

వినియయదారులు రొట్టె కొనుక్కోవాలంటే తమ రేషన్ కార్డులపై దొరికే గోధుమ కోటా కొంత భాగం వదులుకో వలసి వుంటుంది.

23 వ తేదీ తదుపరి దీనిగా రొట్టె అమ్మకం వుండదు.

న్యాయశాసనాలలోని నేతి బీరకాయ న్యాయం

మద్రాసు నవంబరు 10

భారత దేశంలో న్యాయ శాసనాలు దొంగ వ్యాపారులను దొంగ రవాణా దారులను శిక్షించడానికి అ తగా ఉపయోగపడక పోగా వారికి శ్రీరామ రక్షగా ఉపకరిస్తున్నవని, భా ర త రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు కరదం గా ఉన్న తకాలం ఇవి తప్పని సరి యని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి నే డిక్కడ ఎకైక్ ఇన్‌స్టిట్యూట్ కలెక్టర్ల సభలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు

కైరో మహాసభ విశిష్టత

సిరిమావో వివరణ

కొలంబో నవంబరు 10

ఇటీవల కైరోలో జరిగిన తటస్థ రాజ్యాల మహాసభ అంతర్జాతీయ సంబంధాల చరిత్రలో ఒక మైలురాయిగా వుంటుందని సీ లం హ ప్రధాని శ్రీమతి సిరిమావో నేడు పార్లమెంటు ఎగువ సభలో అన్నారు

మహాసభలో సింహళ ప్రతినిధివర్గం కొన్ని నిర్దిష్టమైన ప్రతిపాదనలు చేసిందనీ, వాటి నన్నింటినీ మహాసభ ఆమోదించిందని తెలపడానికి తాసనంతోషిస్తున్నాననీ ఆమె అన్నారు

గుజరాత్‌పై ఇంగ్లీషు రుద్దడం సముచితంగా లేదని శ్రీ ఠాకూర్‌భాయ్‌దేశాయ్

అహమ్మదాబాద్ నవంబరు 11

కార్యకరణ శేంద్రమంత్రులు రాష్ట్ర ప్రభుత్వ విధానాలమీద బహిరంగంగా మాట్లాడడం సరికాదని విన్న నిక్కడ గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ మాజీ అధ్యక్షులు శ్రీ ఠాకూర్‌భాయ్‌దేశాయ్ పత్రికా విలేకరులతో అన్నారు

ప్రభుత్వ విధానాన్ని గురించి వీమన్నా తెస్తువలసి వుంటే ప్రత్యేకంగా మంత్రులో మాట్లాడాలి గాని ఈ విధంగా బహిరంగోపన్యాసాలు చేయరాదని శ్రీ దేశాయి అన్నారు

పిల్లలు చిన్నతనంలో భాషలను సులభంగా పట్టుకోగలరన్నది నిజమే అయినా, స్వభాషనిదే పరాయి భాష నేర్చుకోలేరనేది మరవరాదన్నారు

భారతదేశాన్ని ఏకంచేసే భాషగా హిందీని వర్ధిల్లి పొందింపవలసినదని కేంద్ర ప్రభుత్వానిదనీ, అది అలా కాకే పోవడం గుజరాతు తప్పుకాదనీ హిందీని బలవంతపెట్టి నేర్పలేని ప్రభుత్వం గుజరాత్‌మీద ఇంగ్లీషును రుద్దకలదిన పనిలేదనీ శ్రీ దేశాయి అన్నారు.

దక్షిణ వియత్నామ్ ప్రజలపై అమెరికా అగ్నివర్షం

హాంగ్‌కాంగ్, నవంబరు 10

నవంబరు 7 వ తేదీన సైగాన్ ఈశాన్య దిశగా పాక్‌దాన్ ప్రాంతంపై అమెరికాకు చెందిన 20 యుద్ధ విమానాలు 100 టన్నుల బాంబులను జరిపింది అ క్కడి ప్రజలను దుర్మరణం పాల్జేశారని ఇండిస్తూ ఉత్తర వియత్నామ్ అంతర్జాతీయ కమిషన్‌కు అదిక్షేణ తెలిపినట్టు హనోయ్ రేడియో ప్రకటించింది.

బ్రిటిష్ ప్రభుత్వంతో కొండాసంప్రదింపులు

లండన్ నవంబరు 10

తమ దేశ అంతరంగిక రక్షణను బలపరుచుకొనేందుకు బ్రిటన్‌నుండి ఆయుధసహాయాన్ని తాను కోరతానని ఇటీవల కొత్తగా స్వాతంత్ర్యాన్ని పొందిన 'జాంబియా' అధ్యక్షుడు కెన్నెత్ కొండా వేడిక్కడతనను కలుసుకున్న పత్రికా విలేకరులకు తెలియజేశారు

జాంబియా అభివృద్ధికి బ్రిటన్ చేయగల సహాయం విషయమై బ్రిటిష్ చేరుకు ప్రభుత్వంతో సంప్రదించడానికి కొండా లండను వచ్చారు

బ్రిటిష్ ప్రభుత్వంతో తన సంభాషణలను రేపు ప్రారంభిస్తారు

కామన్ వెల్త్ కార్యదర్శి అర్థర్‌డాటమెలీని వీరు రేపు కలుసుకుని జాంబియా అభివృద్ధికి ముఖ్యంగా వ్యవసాయాభివృద్ధికి బ్రిటిష్ ప్రభుత్వం చేయు ఆర్థిక సాంకేతిక సహాయం గురించి చర్చలు జరుపుతారు

ఈ బియాసు కావలసిన ఆయుధ సహాయం విషయమై నిర్దిష్టమైన ప్రతిపాదనలు, తాను బ్రిటిష్ ప్రభుత్వం ముందు పెడతానని కొండా విలేకరులకు చెప్పారు

నవంబరు 7 వ తేదీన విజయవాడ కోఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకు ఆవరణలో అఖిలభారత సహకార వారోత్సవాలు ప్రారంభింపబడినాయి శ్రీ పెద్దన్నవెంకటసుబ్బయ్య కొండా వందనం జరిపారు.

రష్యా విదేశాంగశాఖ ఉపమంత్రి భారత్ సందర్శన

మాస్కో నవంబరు 11

సోవియట్ యూనియన్ విదేశాంగ ఉపమంత్రివెర్గిలాసిన్ నవంబరు 16నుండినుమారు వారం రోజులపాటు భారతదేశంలో పర్యటిస్తారు

సోవియట్ విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖలో అగ్నేయాసియా విభాగం వ్యవహారాలను ఈయన చూస్తూ వుంటారు భారతదేశంలో వుండగా ఆయన మంత్రుల్ని, ఉన్నతాధికారుల్ని కలుసుకుంటారు.

సేలంవద్ద నదిపొంగి 300 యిండ్లు నేలమట్టం

సేలం, నవంబరు 11

సేలం సమీపానగల తిరువనిమురార్ నదికి వరదవచ్చి నప ఒడ్డునగల 300 యిండ్లు కూలిపోయాయి

వరదబాధితుల్ని సురక్షితప్రాంతాలకు తరలిచారు, సోమవారంరాత్రినుండి సేలంలో భారీ వర్షం పడుతున్నది.

రేవేంద్రపాడు గ్రామ కమ్యూనిస్టు మహాసభ

రేవేంద్రపాడు, నవంబరు 9

గుంటూరుజిల్లా తెనాలితాలూకా రేవేంద్రపాడు గ్రామ కమ్యూనిస్టుశాఖ సర్వసభ్య సమావేశం శ్రీ షేక్ మస్తాన్‌గారి అధ్యక్షతన జరిగింది.

సమావేశానికి తాలూకా సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ ఖాసింఖాన్‌గారలు పాలొన్నారు

గుంటూరులో జరిగే రాష్ట్ర మహాసభకు 50 మందితో 15 గ్రామాలలో ప్రచారం చేస్తూ సభ్యత్వాలు చేసుకోవాలని, కూరగాయలు సహాయం చేయాలని కార్యక్రమం తీసుకున్నారు పార్టీ నిధికి 200 రూపాయలు వసూలు చేయడానికి నిర్ణయించుకొని సుమారు 100 రూపాయలు వసూలు చేశారు. కార్యదర్శి వివేదికను గ్రామ సమస్యల్ని చర్చించి కాబ కార్యదర్శిగా శ్రీ మరీదు కృష్ణమూర్తిని యెన్నుకున్నారు

మాతృగర్భంలో 25 నంబల మృత శిశువు

రాజమండ్రి నవంబరు 7

నేటి ఉదయం ప్రభుత్వాసుపత్రిలో డాక్టరు ఇమాదుద్దీన్ డి యం ఓ 60 సంవత్సరముల వయస్సుగల ఒకస్త్రీకి అపరేషన్‌చేయగా ఆమె కడుపులో ఒక మృత శిశువు వున్నట్లు శిశువు బరువు 7 పౌన్లు వున్నట్లు తెలిసింది, ఆమెకు 28 సంవత్సరాల క్రితమే గర్భిణి రాగా డాక్టరు పరీక్ష చేయించుకోనగా గర్భిణికాదని అతడు చెప్పినట్లు తెలిసింది ఆ శిశువు గత 28 సంవత్సరాలనుండి గర్భతిత్తిలోకాక కడుపులో పెరుగుటవలన 7 8 మాసములు జీవించి వదన మరణించినట్లు తెలిసింది అపరేషన్ చేయించుకొన్న శ్రీ శేషయం వున్నది. చాల మంది ప్రజలు ఈ వింత చూస్తున్నట్లుతెలిసింది

లోపభూయిష్ఠమైన ప్రభుత్వ విధానాలు ఉపఎన్నికలలో ఓటర్లు తగిన తీర్పు చెప్పాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 10

అహార సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం మరింత తీవ్రప్రభావంగల విధానాలను అమలు జరిపేటట్టు వత్తిడి తేవడానికి వీలుగా పూర్ణుడు (యు పి) మాంఫీర్ (బీహార్) పార్లమెంటరీ నియోజకవర్గాలలో జరుగుతున్న ఉపఎన్నికలలో తీర్పు చెప్పవలసిందిగా ఓటర్లకు సంయుక్త సోషలిస్టు పార్టీ సహాయకార్యదర్శి శ్రీ సురేంద్రమోహన్ నేడు విజ్ఞప్తి చేశారు

కేరళలో కాబక పరిస్థితిని చూస్తుంటే గుంటూరు ఏ ఐ సి సి లో ఆహార సమస్యపై ఆమోదించిన తీర్మానం ఎంత అవాస్తవికంగాను, నిర్వీర్యంగాను వున్నదో తేలిపెల్లమవుతున్నదని ఆయన తన ప్రకటనలో విమర్శించారు

ఆహార ధాన్యాల బోరు వ్యాపారాన్ని జాతీయం చేయాలన్న అంశం గుంటూరులో ఏ ఐ సి సి ఆమోదించిన తీర్మానంలో లేకపోవడం శోచనీయమని ఆయన అండించారు

ఉత్తర ప్రదేశ్‌లో బియ్యం సప్లయి

లక్నో, నవంబరు 9

చౌక దుకాణాల ద్వారా యూ పి లో కిలో నెలకు ఎనిమిది కిలోల ఆ హా ర ధా న్యా లు సరఫరా చేయడానికై ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించిందనీ వానిలో ఒకకిలోబియ్యమూ ఒక కిలో మొక్కజొన్నా ఇవ్వబడుతుందనీ రాష్ట్ర ఆహారమంత్రి శ్రీఉగ్రసేన్‌సింగ్ నేగి నేడు పత్రికా విలేకరులతో అన్నారు

మొదట రాష్ట్ర ప్రభుత్వం 8 కిలోలు యూనిటుకు ఇచ్చేది తర్వాత దానిని అరు కిలోలకు తగ్గించారు నేడుమరలపెంచింది

హైద్రాబాద్

హైద్రాబాద్‌లోని జే ఇంజనీరింగ్ వర్క్స్ కార్మికులు ఈ నిరాది సెప్టెంబరు 24 న బోనస్ బిల్ సమ్మెలో పాల్గొన్నందుకు 4 రోజుల వేతనాలను తగ్గించడానికై యజమానులు చేసిన నిర్ణయానికి అసమ్మతి తెలుపుచూ ఈ నెల 8 వ తేదీన జీతాలు పుచ్చుకొనడానికి నిరాకరించారు కార్మికులు నూటికి నూరుపాళ్లూ ఈ సమ్మెలో పాలొన్నారు

కార్మికులు 9 వ తేదీనుండి పని విరమించడం సమ్మె ప్రారంభించడానికి నిశ్చయించారు.

చిరకాలంగా సేద్యం చేస్తూ పట్టా యివ్వబడ్డఫారెస్టు భూములు

దేవరకొండ తాలూకాలో ఫారెస్టు అధికారుల జబర్దస్తీ

దేవరకొండ నవంబరు 10

నల్లగొండజిల్లా దేవరకొండ బ్లాక్ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ యన్. వాసుదేవ్ గారు ఇలా ప్రకటిస్తున్నారు:

నల్లగొండజిల్లా దేవరకొండ తాలూకా గొనబోయినపల్లి గ్రామములో నూటికి 90 వంతులు భూమిలేని కడుబీద రైతులు ఇక్కడిప్రభుత్వ భూములు 1940 పూర్వంనుండి సేద్యముచేస్తూ జీవిస్తున్నారు

కాని ఇంతవరకు పట్టాలు యివ్వబడలేదు 1949 పూర్వము సర్వేనెంబర్లు 519-522-523 ఫారెస్టు లైన్‌లోవుండినని ఇట్టి భూములలో వెట్టుచేసుకోలేవు దెంది ప్రాజెక్టు పిరుపరాలేవ కాశం వున్నందున అనాటి ప్రాజెక్టు స్పెషల్ ఆఫీసరువ్యయముగా పరిశీలించి ఈ భూమిలో సేద్యముకొరకు ప్రత్యేక కాల్వసుకూ దానిర్మించారు అనాటి నుండి ఈ భూమిలో తరి సేద్యము చేస్తున్నారు

ఇందుకు ప్రభుత్వము కూడ అంగీకరించి 1952 లో ఈ నెంబర్లను ఫారెస్టు లైను నుంచి మినహాయించి బొరంబోకు భూములుగా మార్చారు

తదుపరి ఈ భూములను రైతుల సేవ్యాల ప్రకారం దినపారెస్టు చేయుటకు కలెక్టరు పుత్తడ్యులు ఇచ్చినారు పట్టాలు ఇచ్చినారు

స్థానిక ఫారెస్టు అధికారులు వీటన్నిటిని భాదుచేయుకుండా తమ ఇష్టమొచ్చినట్లు లైన్ వేసుకొని రైతులను నానా యిబ్బందులపాలు చేస్తున్నారు మరియు 1965 అది వరిపెర్లను జపుచేసే వుద్దేశంతో అక్రమంగా నోటీసు లిస్తూ బీద రైతులో భయభ్రాంతులు కల్పిస్తున్నారు కాపున ప్రభుత్వం వెంటనే సరియైన విచారణ జరిపి బదిబస్తు లైన్ ప్రకారంగా రైతులకు హామీ ఇస్తూ ఫారెస్టు అధికార్ల అక్రమ లైన్‌ను తొలగిస్తూ నోటీసులు వుప సంహరించుకోవడాలని మనవి చేస్తున్నాను

మరియు యినికాక సర్వేనెంబర్లు 720-520 ఫారెస్టు భూమిలో గత 25-30 సంవత్సరాలనుండి 60 కుటుంబాల అందాడి బీదరైతులు తరిశేవ్యము చేస్తు ప్రతిసంవత్సరము పన్నులు కట్టారీలకు, ఫారెస్టు వుద్యోగులకు అనేక లంచాలు-భూములు ఖరీదుకంటే ఎక్కువడబ్బు-చెల్లించుకొన్నారు.

గత సంవత్సరము వంటలు పరిందనందున మరియు రక్షణ నిధి వగైరా అదనపు ఖర్చులవల్ల పై ఉద్యోగులకు లంచం ఇవ్వని కారణంగా పోలీసు బలగాలతో తుపాకులప్పైర్ విహారముతో వ టలవద్ద కాపలావుండి పైర్లను జప్తుచేసి రైతువున్న చేతున్న కోయించి ధాన్యమునుతమ విలాసాలకువుపయోగించు కున్నారు

అదే విధ గా యీ సంవత్సరము కూడ-వుపయోగించుకోవాలనే వుద్దేశంతో 1965 అది పైర్లు జప్తు చేస్తున్నారు

కాన ప్రభుత్వ జి వో నెం. 1408 తేది 27-7-58 ప్రకారం చెట్టుచేసు వకువులమేతకు నిరుపయోగముగావున్న యీ భూములనుకూడ ఫారెస్టు లైన్‌నుంచి మినహాయించి శేష్యము చేయబడిన రైతులకు పట్టాలనుమతి ఇస్తుందగలరని మనవిచేస్తున్నాను

తుమ్మలపెనుబాడులో కమ్యూనిస్టు బహిరంగ సభ

తుమ్మలపెనుబాడు నవంబరు 9

సూర్యాపేట తాలూకా, తుమ్మలపెనుబాడు గ్రామ కమ్యూనిస్టు శాఖ సమావేశం ఈ నెల 8 న జరిగింది. 45 మంది పార్టీ సభ్యులు హాజరైనారు. శ్రీ ధర్మ నిక్షం, శ్రీ జి పిచ్చిరెడ్డి, శ్రీ యం అనంతరెడ్డిగార్లు పార్టీ మహాసభల కార్యక్రమం పోటీపార్టీవారి కార్యకలాపాల గురించి వివరించారు

ఆ పాయంత్రం గ్రామశాఖ ఆఫీసుపై శ్రీ ధర్మనిక్షంగారు జండా ఎగురవేసిన విస్మయ సన్నాయిమేళం దప్పుల తోడుగేగింపుజరిగినది తదుపరిబహిరంగసభజరిగింది ఈగ్రామంపోటీ పార్టీ తాలూకా కమ్యూనిస్టు నాయకుడైన శ్రీ అల్లుబెల్లి వెంకట్రాం నర్సింహారెడ్డిగారి స్వంత గ్రామం ఇది వీరు పంచాయతీ సర్పంచ్‌గా కూడా ఎన్నికైనారు

సభకు దప్పులు రావివ్వకుండా ఒకరోజు ముందే పంచాయతీ ఆఫీసులో వీరి ఆసుపటులు తీసుకొచ్చి పెట్టుకున్నారు. దానితో ప్రజల ఉద్రేకం యినుసుదించి పట్టుదలతో అన్ని వర్గాలవారు ఊరేగింపులో పాల్గొన్నారు బహిరంగ సభకు శ్రీ మెరెడ్డి సూర్యనారాయణ అధ్యక్షత వహించారు. సభకు రెండు వేల మంది హాజరైనారు

శ్రీ ధర్మనిక్షంగారు జాతీయసమితి రూపొందించిన మహాపాయిదా కార్యక్రమాన్ని వివరించారు శ్రీ జి పిచ్చిరెడ్డి తాలూకాలో పోటీ పార్టీవారూ ప్రజాఉద్యమాలపై మాట్లాడారు

శ్రీ అనంతరెడ్డి కోట కృష్ణారెడ్డి మాస్టర్ దిన పిదన సూర్యాపేట యువజన నాట్యమండలివారిచే 'పంచాయతీ ఎత్తులు' అనే నాటిక ప్రదర్శించబడింది.

బెల్లంపల్లి పట్టణ కమ్యూనిస్టు మహాసభ

బెల్లంపల్లి నవంబరు 8

బెల్లంపల్లి పట్టణ కమ్యూనిస్టు మహాసభ మొన్న శ్రీ ఎలిగేటి నర్సయ్యగా అధ్యక్షతను జరిగింది జిల్లాసమితి కార్యదర్శి శ్రీ బి గంగారాంగారు పార్టీ ముసాయిదా కార్యక్రమాన్ని వివరించారు. పట్టణకమిటీ కార్యదర్శి శ్రీ ఎ. బాలయ్యగారు కార్యకలాపాలను గురించి వివరించారు శ్రీ బాలయ్య కార్యదర్శిగా శ్రీ దుర్గం కొమురయ్య ఎలిగేటి నర్సయ్యగార్లు సహాయ కార్యదర్శులుగా, శ్రీ కారపు రాజు కోశాధికారిగా 17 గురితో పట్టణ కమ్యూనిస్టు కమిటీ ఎన్నుకున్నారు.

సభా ప్రారంభంలో అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ నాయకులు మార్క్స్‌వోర, టోగ్లియాటి వ్రదాని నెహ్రూ మరణం సంతాపాన్ని ప్రకటించారు.

'బెల్లంపల్లిలోని 35 జేలంమంది ప్రజలకు తిరిగిగజలు సరిగా సప్లయికానందున నానా అవస్థలకు గురి అవుతున్నారు ఇటీవల కొంత మందికి గుర్తింపుకార్డులు ఇచ్చారు. కాని స్టాకు లేదన్న పేరుతో ధాన్యం సప్లయి చేయనందున బెల్లంపల్లి ప్రజల్లో తీవ్రంగా అసంతృప్తి పెరుగుతున్నది ప్రభుత్వం వెంటనే ధాన్యం స్టాకు తెప్పించి కార్డులద్వారా అందరికి సరిపడ ధాన్యం సప్లయి చెయ్యాలి బ్లాక్ మార్కెట్‌లో అధికధరకు ధాన్యం అమ్ముతున్నవారిపై కఠిన తర్వాయి తీసుకోవాలి' అని మహా సభ తీర్మానించింది

రాజమండ్రి కోటగుమ్మంశాఖ

రాజమండ్రి నవంబరు 10

రాజమండ్రి కోటగుమ్మం కమ్యూనిస్టుశాఖ సమావేశం శ్రీ సినినిటిసత్యంగారి అధ్యక్షతను 9 వ తేదీన జరిగింది పట్టణ కమ్యూనిస్టు కమిటి సభ్యులైన శ్రీ వడాల రామారావు హాజరైనారు

రూపాయికి రెండు కిలోల బియ్యం అమ్మాలనీ ఇప్పుడు రాజమండ్రిలో చౌకడిపోలు ఎలిమిడే వుండి, పట్టణ జనాభా అంతా వీటిపై కే ఎగబడటంవల్ల చాలా గొడవలు జరుగుతున్నాయి గనుక రాత్రుళ్ళు డిపోలవద్దనే జనం పడుకుంటున్నారనీ, అందుచేత అయా వార్డులు నెలబడువారిగా యీ డిపోలవద్ద బియ్యం ఇవ్వాలని కలెక్టరును కోరుతూ తీర్మానించారు.

క్రీడలు

మార్టేరు హాస్టల్

మహాశయా!

నేను 1947 లో అత్తిలిలో శ్రీ హెచ్ బాలార వసతి గృహమును స్థాపించినీ ప్రభుత్వంచారిచే రిజిస్ట్ర

కృష్ణాజిల్లా కమ్యూనిస్టు మహాసభ ప్రారంభం

అన్ని తాలూకాలనుండి 275 మంది ప్రతినిధుల హాజరు

గన్నవరం నవంబరు 10

కృష్ణాజిల్లా కమ్యూనిస్టు పార్టీ 8 వ మహాసభ నేటి సాయంత్రం ఇక్కడ అత్యుత్సాహ వాతావరణంలో ప్రారంభమయింది. వివిధ తాలూకాల నుండి ఇంతవరకు 275 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

శ్రీయుతులు అట్లూరి సీతారామయ్య కారు మూరు దేవసుందరరావు దలపాని జగన్నాథరావు, పాటిబండ్ల కోదండరామయ్య మోదుమూడి శ్రీహరిరావు గారలతో అధ్యక్షవరం ఏర్పడింది.

శ్రీయుతులు జె ఎస్ ఆర్ ఆంజనేయులు, దాసరి నాగభూషణరావు మైనేని లక్ష్మణ స్వామి వెల్లంకి విశ్వేశ్వరరావు దండ్రా రామలింగయ్యగార్లతో సారథ్యనంయు ఏర్పడింది.

తొలుత రాష్ట్రసమితి కార్యదర్శివర్గసభ్యులు శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ అరుణపతాకాన్ని ప్రతిష్ఠ చారు.

ఆహ్వానసంఘ అధ్యక్షులు శ్రీ కాట్రగడ్డ పెదవెంకట్రాయుడు ప్రతినిధులకు, రాష్ట్ర నాయకులకు స్వాగతం చెప్పారు.

రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పీలం రాజశేఖరరెడ్డి జాతీయ అంతర్జాతీయ పరిస్థితిపైన సుదీర్ఘమైన కార్యక్రమంపైన నివేదిక ప్రారంభించారు.

అంతర్జాతీయ కమ్యూనిస్టు నాయకులకు జోహార్లు

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో మూడు కీలకాల కాలం ప్రధాన నాయకులుగావుండి, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి అకుంఠిత సేవచేసి యిటీవల మరణించిన ఇటలీ కమ్యూనిస్టుపార్టీ నాయకులు కామ్రేడ్ టోగ్లియాటీ ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ నాయకులు కామ్రేడ్ థోరే జర్మనీ కమ్యూనిస్టు నాయకులు కామ్రేడ్ గ్రోట్వాల్, అమెరికన్ కమ్యూనిస్టు నాయకులు డేవిస్ ఎలియనిస్ ఫ్రెంచ్ సోవియట్ కమ్యూనిస్టునాయకులు కామ్రేడ్ కుసినిన్‌గార్ల మృతికి మహాసభ తన గాఢ సంతాపాన్ని ప్రకటించింది.

భారత కమ్యూనిస్టు ఉద్యమ రథచోదకులలో ఒకరుగా వుండి 51 సంవత్సరాల భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శిగావున్న కామ్రేడ్ అజయ్‌ఘోష్ 1962 జనవరిలో మరణించారు. ఆయన మరణం వలన మన పార్టీకి తీరని లోటు కలిగింది.

ఆయన మరణానికి యీ మహాసభ తన గాఢ సంతాపాన్ని ప్రకటిస్తోంది. వారు ఏ ఆశయం కొరకు కృషిచేశారో ఆ కృషిని కొనసాగించి, వారి ఆశయాన్ని సాధిస్తామని యీ మహాసభ శపథం చేస్తోంది.

భారతదేశ స్వతంత్ర పోరాటంలో భాగస్వామిగా వుండి, దాని కి నాయకత్వం వహించి, స్వతంత్ర భారతావనికి తొలి ప్రధానిగా 17 సంవత్సరాలు వుండి అనుపులుదాసిన కీర్తిశేషులు జవహర్‌లాల్ నెహ్రూ మృతికి యీ సభ తమగాఢ సంతాపాన్ని ప్రకటిస్తోంది.

కాంతివుద్యమంలో ప్రముఖపాత్ర వహిస్తూ ప్రజాతంత్ర పుద్యమాలకు సహాయ పడుతూ వచ్చిన శ్రీయుతులు జయప్రకాశ్ నారాయణ్ గార్లకు మరణానికి యీ సభ తన విచారాన్ని ప్రకటిస్తోంది.

సూరంపల్లి మృతవీరులకు జోహార్లు

పూరంపల్లి జి.జయపోరాటంలో కర్షకవీరుల తరపున నిరాటంక పోరాడుతూ మొఖానాచార్లు తుపాకీ గుండ్లకు బలియైన అమరజీవులు అన్నే రామారావు, బోడపాటి అంజయ్య బొడ్డపాటి లక్ష్మయ్యగార్లకు మహాసభ తన విప్లవ జోహార్లర్పిస్తోంది.

జీవితమంతా పీడిత ప్రజాసేవకే అంకితం చేసి ఆ పీడిత ప్రజా హక్కుల రక్షణకే ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ వారు యే ఆశయ సాధనకై తమ అనువు లర్పించారో ఆ ఆశయాన్ని సాధించడానికి నిర్విరామ కృషి సాగించగలమని యీ మహాసభ శపథం చేస్తోంది.

శ్రీ చావన్ లండన్ రాక

లండన్, నవంబరు 11

భారత రక్షణ కార్యక్రమాలకు బ్రిటన్ అందించే సహాయాన్ని గురించి చర్చలు జరపడానికి రక్షణ మంత్రి శ్రీ వై బి చావన్ నేడు లండన్ వచ్చారు

మా రక్షణ కార్యక్రమాలకు సంబంధించిన ప్రధాన విషయాలను గురించి బ్రిటిష్ ప్రభుత్వంతో చర్చి చడానికి నేనిక్కడికి వచ్చాను అని ఆయన లండన్ విమానాశ్రయంలో పత్రికల వారితో అన్నారు.

నాకా రంగంలో బ్రిటన్ మాకు సహాయం చేస్తుందని విశ్వసిస్తున్నాను" అని చెప్పాడు

ఫైగేట్లనుగాని లేదా జలాంతరాములనుగాని భారతదేశం బ్రిటన్ దగ్గర కొనే అవకాశం వుందా అని అడిగిన ప్రశ్నకు చావన్ జలాంతర్గాములవల్ల మరో ఆసక్తి వుంది ఫైగేట్ల నిర్మాణంవల్ల మాకు ఎక్కువ ఆసక్తి వుంది అని సమాధానం చెప్పాడు. అయి నా ఏమవుతుందో చూద్దాం అన్నారు

రష్యా – చైనాలమధ్య సంబంధాలు మెరుగయితే మిగ్‌విమానాల వల్లయి విషయంలో రష్యా తన వాగ్దానానికి కట్టుబడే వుంటుందా అని అడిగిన ప్రశ్నకు చావన్ ఇలా సమాధానం యిచ్చారు

మిగ్‌ల విషయంలో కుదిరిన ఒప్పందం నాకు – కృశ్చేవ్‌కు మధ్య కుదిరి ది కాదు భారత – సోవియట్ దేశాల మధ్య కుదిరిన ఒప్పందం అది.

రష్యా తన మాటకు కట్టుబడి వుంటుందని నాకు పరిపూర్ణ విశ్వాసం వుంది ఆయితే చైనాతో ఒక అంగీకారానికి వస్తే రావచ్చు" అని కూడా ఆయన అన్నారు

ఐ. రా. స. ఆర్థిక సంక్షోభం

రష్యా – అమెరికాల మధ్య ప్రత్యక్ష సంప్రతింపులు

న్యూయార్క్ నవంబరు 11

ఐరాస ఆర్థికసంక్షోభ విషయం ఐరాసలో రష్యా ఓటింగ్ హక్కు విషయమై అమెరికా రష్యాల మధ్య ప్రత్యక్ష సంప్రతింపులుప్రారంభమైనవి అయితే ఇంతవరకు ఈసంప్రతింపులలో అభివృద్ధి కనిపించడం లేదని యిక్కడి దౌత్య వర్గాలవారిద్వారా తెలుస్తున్నది

ఐ రా స లోని రష్యా ప్రతినిధి నికోలోయ్ పెదరంకో అమెరికా రాయబారి అడిలెస్టీవెన్సన్‌ను నిన్న కలుసుకొని పరస్పరం మాట్లాడుకున్నారు అయితే ఆ విషయాన్ని ఉభయ పక్షాలు బయటపెట్టలేదు

రష్యా బకాయిలు విషయమై ఏ పక్షం నుంచి జనరల్ అసెంబ్లీకి ఓటింగ్ పెట్టినా అది ఐ రా స కు నష్టమేనని చిన్నదేశాల ప్రతినిధులు భావిస్తున్నారు.

రష్యా బకాయిల విషయంలో వోటింగ్ తీసుకుంటే తమకే జనరల్ అసెంబ్లీలో మెజారిటీ వస్తుందని అమెరికా వర్గాలు అంటున్నా ఆ సమస్య సభ ముందుకు వచ్చే రూపం, పద్ధతిపై అమెరికాప్రతిపాదన జయాపజయాలు ఆధారపడి వు టాయి

ఈ విషయంలో అమెరికాకు కొద్ది మెజారిటీ వస్తేరావచ్చు గానిశాశ్వతమైన 2/3 వంతుల మెజారిటీరాదు

అంతేగాకుండా అనేక దేశాలు ఓటింగులో పాలొనకపోవచ్చు

రష్యాతోటు మిగతా కమ్యూనిస్టు దేశాలు కూడా కాంగోలో కాంతిరక్షణ దళాలకు పెటిన బిల్లులో తమ భాగాన్ని ఇవ్వ నిరాకరించటం తథ్యం

ఫ్రాన్స్ కూడా కాంగో విషయంలో బకాయి ఇవ్వనంటున్నది. జనవరిలో ఫ్రాన్స్ విషయంలో కూడా ఇదే పరిస్థితి ఏర్పడుతుంది.

సెప్టెంబరులో భారత్ ఎగుమతులు

న్యూఢిల్లీ నవంబరు 10

ఈ సంవత్సరం సెప్టెంబరు మాసంలో భారతదేశ ఎగుమతులు ఇదివరకు ఏ ఒక్క మాసం ఎగుమతులకంటేగూడా అధికంగా వున్నవి.

సెప్టెంబరులో 75 కోట్ల రూపాయల వస్తువులు మనదేశంనుండి విదేశాలకు ఎగుమతి అయినాయి 1963 సెప్టెంబరులో జరిగిన ఎగుమతుల విలువకంటే ఇది 12 కోట్లు ఎక్కువ

మద్రాసులో 16 నుండి రేషనింగ్

మద్రాసు నవంబరు 11

మద్రాసు నగరంలో యీ నెల 16 వ తేదీ నుండి కుటుంబ కార్డుల పద్ధతిపై రేషనింగ్ అమలు జరుగుతుందని, ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం యీ రోజు ప్రకటించారు

కుటుంబంలో పెద్దవారికి ఒక్కొక్కరికి వారానికి ఒక లీటర్ నియ్యం ఒక లీటర్ గోధుమ యివ్వబడుతుంది 12 సంవత్సరాల లోపు బిడ్డలకు అందులో సగం మాత్రం యిస్తారు ఒక్కొక్క కుటుంబానికి మొత్తమీద 10 లీటర్లనియ్యం 10 లీటర్ల గోధుమకు మించి యివ్వరని ఆయన చెప్పారు

ఈ రేషనింగ్ పద్ధతిని అమలుజరిపే కొరకు నగరంలో జనాభా లెక్కల సేకరణ పూర్తికావి డ జరిపి హోంగార్డుల ద్వారా యీ కార్డుల పంపిణీ జరుగుతుంది.

నగరాన్ని ఆనుకుని వున్న గ్రామాలలో కూడా యీ పద్ధతినే ప్రవేశపెడ్తారు

నగరంలో 4½ లక్షల కుటుంబాలు 20 లక్షల జనాభాకలదు వున్నట్లు లెక్కతేలిందని ముఖ్యమంత్రి చెప్పారు

గుంటూరు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఎన్నికలు

అధ్యక్షులుగా శ్రీ చంద్రమౌళి ఎన్నిక

గుంటూరు నవంబరు 11

గుంటూరుజిల్లా సహకార మార్కెటింగు సొసైటి జనరల్‌బాడీ సమావేశంలో శ్రీ జాగర్లమూడి చంద్రమౌళిని అధ్యక్షులుగా నేడిక్కడ ఎన్నుకున్నారు.

జనరల్‌బాడీ సమావేశం శ్రీ పాటిబండ్ల శివలింగయ్యగారి అధ్యక్షతన జరిగింది.

ఈ సొసైటి జనరల్‌బాడీని పిలిచి ఎన్నికలను ఈరోజు జరపమని కో ఆపరేటివ్ జాయింటు రిజిస్ట్రారుకు హైకోర్టు ఉత్తర్వు జారీచేసింది

జిల్లా ఒక టుబాకో కోఆపరేటివ్ సొసైటి తరపున చంద్రమౌళి ప్రత్యర్థివర్గానికి చెందిన శ్రీ జ్ఞకారెడ్డి పిల్లుతున్న అర్జీపై గుంటూరుజిల్లా మున్సిఫ్‌మజిస్ట్రేటు కోఆపరేటివ్ జాయింట్ రిజిస్ట్రార్ ఈ ఎన్నికను జరపరాదని ఉత్తర్వు లిచ్చారు

ఆ ఉత్తర్వులో జాయింట్ రిజిస్ట్రారును ఎన్నికలు జరపరాదని మాత్రమే వున్నది కాని జనరల్‌బాడీ జరపవద్దనలేదని జనరల్ బాడీ సమావేశం జరిపి చంద్రమౌళివర్గం దైరెక్టర్లను అధ్యక్ష, ఉపాధ్యక్షులిని ఎన్నుకున్నది

ఉపాధ్యక్షులుగా శ్రీ అన్నే పంజీవయ్యను ఎన్నుకున్నారు

ఎన్నికయిన మిగతా దైరెక్టర్ల పేర్లు యినియమ్ రోశయ్య కె. శ్రీరామమూర్తి యమ్. శేషగిరిరావు, ఏ కొండయ్య, సి హెచ్ జగన్నాథరావు కె సీతయ్య

'బాధ్యత' గల పత్రికలు బయటపెట్టే అధికార్ల అవినీతి

దర్యాప్తు జరిపించాలనే సంతానం కమిటీ సిఫార్సుకు కేంద్ర ప్రభుత్వ ఆమోదం

న్యూఢిల్లీ, నవంబరు 11

అధికార్ల అవినీతికి సంబంధించి బాధ్యతాయుతమైన వార్తా పత్రికలలో వచ్చిన ఆరోపణలను ఫిర్యాదులను పరిశీలించి సమగ్రంగా దర్యాప్తు జరిపాలన్న సంతానం కమిటి సిఫారసులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది

ప్రభుత్వ వర్గీయులలో సక్రమమైన సామూహిక వాతావరణాన్ని కల్పించడానికి వార్తా పత్రికలు ఆరోగ్యకరంగా పోరాడగలవని సంతానం కమిటీ తన నివేదికలో సూచించింది

ప్రభుత్వోద్యోగుల అవినీతిని బట్టబయలు చేయడం లేదా అందించడం వారి విధ్యుక్త ధర్మాలను సక్రమంగా నెరవేర్చేలా చూడడం ప్రతి స్వతంత్ర వార్తా ఎత్రిక హక్కు అని ఈ నివేదిక స్పష్టీకరించింది.

బాధ్యతగల వార్తా పత్రికలలో వచ్చిన ఆరోపణలను ఫిర్యాదులను ప్రభుత్వం శీఘ్రంగా పరిశీలి చే సమయంలో ప్రజాజీవితాన్ని కలుషితం కాకుండా కాపాడులో పత్రికలు ప్రధాన పాత్ర నిర్వహించడానికి తోడ్పడు తాయనికూడా ఈ నివేదిక పేర్కొన్నది తాము అనుమానించిన అవినీతి దుర్మార్గం గురించి సత్యదూరమేదర్యాప్తుజరపవలసిన స్వరూపంగలఫిర్యాదు లన్నింటిని గురించి సక్రమం సంపాదకులు విలేకరులు ప్రజాసు అవినీతి నిహ అధికార్లకు లేదా కేంద్ర సమాచారానికి తెలియ జేసేందుకుపత్రికాసంపాదకులు, విలేకర్లను ప్రోత్సహించాలని కూడా సంతానం కమిటీ సూచించింది.

అధికార్ల అవినీతికి సంబంధించిన ప్రభుత్వ దర్యాప్తులను వారిపై తీసుకున్న చర్యలను ప్రత్యేకించి బాధ్యతాయుతమైన పదవులలో వున్న అధికార్లకు సంబంధించిన వాటిని పత్రికలకు తెలియజేయాలని కూడ ఈ నివేదిక ఉద్ఘాటించింది

'మానవతావాది నెహ్రూ' శ్రీప్రకాశ్ ప్రసంగం

న్యూఢిల్లీ, నవంబరు 11

కుటుంబ సభ్యునిగా మిత్రునిగా సహచరునిగా నాయకునిగానేగాక ప్రజాసమస్యలవల్లకూడా మానవతా దృక్పథంతో నెహ్రూ వ్యవహరించేవారని నేడు శ్రీప్రకాశ్ అన్నారు.

'మానవతావాదిగా నెహ్రూ అనే అంశంపై ఆల్ ఇండియా రేడియోలో ప్రసంగిస్తూ నెహ్రూ ప్రపంచ విఖ్యాత పొందినప్పటికీ సామాన్య మానవ జీవితరంగాన్ని ఆయన ఎప్పుడూ విస్మరించలేదని శ్రీ ప్రకాశ్ అన్నారు.

ఉత్పత్తిని పెంచడం కాలం ధరలను అదుపులో పెట్టడం సాధ్యం కాదని ప్రముఖ కోటీశ్వరుడు శ్రీ శి డి బిర్లా చెప్పాడు

ఒరిస్సా మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయాలి

స్వతంత్ర, సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకుల డిమాండ్

భువనేశ్వర్ నవంబర్ 11

ఒరిస్సా రాష్ట్ర మంత్రి వర్గాన్ని తక్షణం బర్తరఫుచేయాలి మంత్రి వర్గంపై వచ్చిన అవినీతి ఆరోపణల దర్యాప్తు కోసం ఒక దర్యాప్తు సంఘాన్ని నియమించాలి అంటూ రాష్ట్ర శాసన సభలోని స్వతంత్రపార్టీ ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఆర్ యన్ సింగ్‌దేవ్ సంయుక్త సోషలిస్టు గ్రూపు నాయకుడు శ్రీ ప్రసన్న కుమారదాస్ యీ రోజు విడుదల చేసిన ఒక సంయుక్త ప్రకటనలో కేంద్రప్రభుత్వాన్నిడిమాండు చేశారు

రాష్ట్రంలో యిటీవల వచ్చిన వరికొనాలన్నిటి గురించి కేంద్రానికి ముందుగానే తెలుసు. అందుకని వీటికి కేంద్రం కూడా విధిగా బాధ్యత వహించాల్సి వుంటుంది.

విద్యార్థి ఆందోళన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనాలోచితంగానూ తెంపరి తనంతోనూ ప్రవర్తించి విద్యార్థులను కవ్వించింది దీని అంతటి పరిణామానికి పెద్ద పెట్టున ప్రజా పెల్లుబ పక్క పోవచ్చు

విద్యార్థులు అధ్యుమైన గాంధేయ పద్ధతుల్లో తమ ఆందోళనను నిర్వహించి వుండక పోవచ్చు అయినా వారి పోరాటానికి లక్ష్యముద్దేశ్యం వ్యక్తుల గౌరవ ప్రతిష్ఠలను కాపాడే దుకు వారు పడుకట్టారు.

కానవసత్యులంతా కానవసభను బహిష్కరించేటంతవరకు వెళ్ళారు అయినా పాలక పార్టీ కళ్ళుతెరవలేదు, పైగా రాజకీయ కార్యకర్తలను విద్యలనిదిగా పేర్పాదించింది

అత్యవసర కానవాసం, రక్షణ చట్టాన్ని దుర్వినియోగ పరచింది. విద్యార్థి కార్యాచరణ సమితితో జరిగిన, ఒప్పందాన్ని ప్రభుత్వం పత్రికాముఖాన ప్రకటించలేదు దీనిచెప్పాలను విడుదల చేయలేదు.

దీనినిబట్టి యీ ఒప్పందాన్ని రాష్ట్ర ప్రభుత్వం బుట్టదాఖలా చేయజూస్తున్నట్లు కన్పిస్తున్నది. అని వారా ప్రకటనలో విమర్శించారు.

అణ్వస్త్రాలపై అమెరికా బ్రిటన్‌లలోని విషప్పుల మోజు

ఎటికన్ నవంబరు 11

అణ్వస్త్రాలన్నింటిని ఒకే గాట కట్టి వాటి ప్రయోగాన్ని నిరసించడం తగదంటూ అమెరికా, బ్రిటన్లకు చెందిన క్రైస్తవ మతాధిపతులు కొందరు రోమన్ కాథలిక్ మతాధిపతికి నివేదించారు

'వర్తమాన ప్రపంచంలో దర్శి ప్రాంగ్' అనే ప్రకటన శాంతి సాధన కృషికి సంబంధించిన భాగాన్ని తిరిగి రాయాలని వీరు కోరుతున్నారు.

శాంతి సాధనకృషిలో సర్వోపరిశాంతినిచ్చే దిన్నతరహా అణ్వస్త్రాలున్నవనే అంశాన్ని విస్మరించరాదని వాషింగటన్ సహాయ విషన్ పిఎస్ వాదించుతున్నారు

ఆత్మరక్షణకోసం జరిపే యుద్ధంలో కొన్ని కీలకలక్ష్యంలపై అణ్వస్త్రాలను ప్రయోగించడం న్యాయసమ్మతమేనని లివర్‌పూల్‌కు చెందిన ఆర్చ్‌బిషప్‌కార్డి ఆండ్రూబెక్ వాదన

అయితే, అమాయక ప్రాణికోటిని హతమార్చడాన్ని దర్శి సమ్మతించరాదని ఆయన అంటున్నారు. అణ్వస్త్ర ప్రయోగాన్ని విదక్షణా రహితంగా అందించడం తగదనికూడా ఆయన అభిప్రాయం.

అణ్వాయుధాల నిర్మాణం

వాటికన్ సిటీకౌన్సిల్ విమర్శ

వాటికన్‌సిటీ నవంబరు 9

ప్రపంచంలో శాంతి సుస్థిరతను కాపాడే విషయంపై నేడిక్కడ జరిగిన వాటికన్ సిటీ కౌన్సిల్ సమావేశం చర్చించింది

అణ్వాయుధాల నిర్మాణాన్ని ఈ చర్చల సందర్భంలో పలువురు వక్తలు నిశితంగా విమర్శించారు

అణ్వస్త్రాలను ఉపయోగించడం మానవాళికి మహాపరాధం చేయడమేనని సమాజం బలవంతంగా వున్నప్పుడు, ఇరుపక్షాలు అణ్వాయుధాలు కలిగివున్నప్పుడు మాత్రమే, శాంతి ఏర్పడుతుందనే పాతకాలపు భావాలను విడిచి పెట్టి అన్ని రకాల అణ్వాయుధాల నిర్మాణాన్ని నిషేధించి సంపూర్ణ నిరాయుధీకరణకు కృషిచేయాలని జాన్‌పాల్ గిల్‌హెన్ ఈ చర్చల సందర్భంలో అభ్యర్థించాడు.

ఆధునిక యుగంలో శాంతి – యుద్ధము అనే సమస్యపై క్రీస్తుయొక్క పాత్రపై కార్డినల్ బెర్నార్డ్ మాట్లాడుతూ అన్ని రకాల అణ్వాయుధాల నిర్మాణాన్ని నిషేధించాలనే బోప్‌జాన్‌యొక్క సందేశాన్ని చర్చి యొక్క పాత్రతైగల సభకంలో చేర్చాలని కోరాడు

నైరుతి ఆఫ్రికాలో విదేశీ కంపెనీలు

బహుళజాతి సంఘం ప్రత్యేకత

బరోడా, నవంబరు 10

'నైరుతి ఆఫ్రికా' లో విదేశీ కంపెనీల కార్యకలాపాలను కట్టిపెట్టాలని కోరుతున్న విషయాన్ని బహుళ జాతి జనరల్ అసెంబ్లీ బహుళ ప్రత్యేక సంఘం నేడు ఆమోదించింది దీనిని పాశ్చాత్య రాజ్యాలు తీవ్రంగా వ్యతిరేకించాయి

ఎనిమిది దేశాలు ఈ నివేదికను తయారు చేశాయి పాశ్చాత్య రాజ్యాల విమర్శల అనంతరం దానికి కొన్ని సవరణలు ఆమోదింపబడ్డాయి. అయినా ఆస్ట్రేలియా, ఇటలీ, బ్రిటన్ అమెరికాలు దానిని వ్యతిరేకించాయి నివేదిక ప్రానిన కమిటీలో వున్న డెన్మార్కు చిలీ ఉరుగ్వే వెనిజులాలు తటస్థంగావున్నాయి సదరహిత దేశాలు అనుకూలంగా వోటుచేశాయి

"నైరుతి ఆఫ్రికా" లోని సహజ సంపదను మానవ సంపదను కొల్లగొట్టేటందుకు అంతర్జాతీయ కంపెనీలకు దక్షిణాఫ్రికా కొనకూడాలి ఇవ్వడాన్ని జనరల్‌అసెంబ్లీ తీవ్రంగా అందించాలి "–అని ఆ నివేదిక కోరుకుంది

బ్రిటన్, అమెరికాలను పేర్కొని ఆ రెండు దేశాలూ దక్షిణాఫ్రికా అనుసరిస్తున్న విధానాలను బలపరచడం మానుకోవాలని కోరాయి

సెకండరీ పాఠశాలల అభివృద్ధికి బిల్లు

న్యూఢిల్లీ నవంబరు 11

రాజధానిలో సెకండరీ పాఠశాలల ఏర్పాటుకు అభివృద్ధికి అవకాశమిచ్చే దట్టాన్ని చేసేందుకు వచ్చే పార్లమెంటు సమావేశంలో బిల్లును ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఉన్నత స్థాయిలో నేడు నిర్ణయం తీసుకున్నది

సెకండరీ ఉపాధ్యాయుల ఉద్యోగకాల పరిమితికి సంబంధించిన విషయంపై నిబంధనలను కూడా ఈ బిల్లులో పొందు పరుస్తారు.

నాగా ప్రజలకు నాగభూమి గవర్నర్ సాహే విజ్ఞప్తి

కోహిమా నవంబరు 11

భారత యూనియన్ నుండి నాగభూమి విడి వడాలన్న వ్యర్థ నినాదాలను మాని భారత యూనియన్ చాచిన స్నేహహస్తాన్ని అభేద్యమైన బాంధవ్యాన్ని అంగీకరించి వలసినదిగా నాగాప్రజలకు నాగభూమి గవర్నర్ శ్రీ విష్ణు సాహే నేడిక్కడ విజ్ఞప్తి చేశారు

నాగభూమి భవిష్యత్తుకు తద్వారా దేశ భవిష్యత్తుకు నాగప్రజలు గొప్ప పాత్ర వహించేరీతిగా నాగభూమి సత్వరాభివృద్ధికి భారత యూనియన్ కృతనిశ్చయతతో పు దని శ్రీ సాహే అన్నారు కోహిమాపట్టణంలో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా చెప్పారు నేటి ఉదయం శ్రీసాహే ఇక్కడికి రావడంతో నాగ ప్రజలు ఆయనకు ఘన స్వాగతమిచ్చారు

నాగభూమిని భారత యూనియన్ నుండి వేరుచేయాలని కొంతమంది చేసిన ప్రసంగాలను ఆయన వ్రస్తావిస్తూ ఇలాంటి అసాధ్యమైన ఆదరణ పాధ్యంకాని కోర్కెలు సక్రమమైన పరిష్కారానికి ప్రోపతియవని పృష్టీకరించారు

ఆయన ఇంకా ఇలా అన్నారు:

ఎత్యాగమైనా చేసి భారత యూనియన్ సంగతను పరిరక్షించాలని ప్రతివారు భావించాలి నాగాప్రజలకు శాంతి లభించకూడదని కోరేవారు మాత్రమే అసాధ్యమైన ఆదరణ యోగ్యంకాని కోర్కెను కోరుతున్నారు వీరి ప్రయత్నాలకు మోసపోవద్దు.

నాగభూమిలో శాంతి సమస్యను గురించి వ్రస్తావిస్తూ సంవత్సరాల తరబడి కల్లోలం అనంతరం నాగభూమిలో శాంతి నెలకొన్నది. ఈ శాంతి ఇక ఎంతకాలం నెలకొ టుందనేది ప్రభుత్వంమీద అజ్ఞాత నాగానాయకులమీద నాగప్రజలమీద ఆధారపడివు టుందని వారు ఈ శాంతిని పరిరక్షించాలని శ్రీ సాహే విజ్ఞప్తి చేశారు.

అధికారోత్పత్తికి కార్పొరేషన్ ఆహార

మనిలా సభలో భారత ఆహార మంత్రి

మనిలా, నవంబరు 11

ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ ఏడవ ప్రాంతీయ మహాసభలో భారత ఆహార వ్యవసాయశాఖామంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ భారతదేశంలో వ్యవసాయోత్పత్తులు దీర్ఘకాలం గతిలో పెడగుకూనేవున్నాయన్నారు అయితే గత ఒకటి రెండేళ్లుగా భారతదేశంలో అవసరాలకు సల్లయిలు చాలడం లేదనీ. అందుచేత ఆహార ధరలు పెరిగిపోయాయనీ ఆయన అన్నారు

ఈ పరిస్థితి మూలంగా ఆహార వ్యవసాయ రంగాలలో ప్రభుత్వం తీసుకొ టున్న విధానాలలో కొంత అదుర్దానిస్తూందన్నారు

ఆహార కార్పొరేషను అనే కొత్తసంస్థను ప్రభుత్వం ఏర్పరుస్తున్నదనీ అది ధరలను స్థిరపరచడానికి పుడ్డేశించబడిందనీ ఆయన అన్నారు

ఈ సంస్థను వ్యాపారంకోసమూ మరియొక కోసమూ వినియోగించడమే కాకుండా దేశంలో వుత్పత్తిని పెంచడంలో ప్రముఖపాత్ర వహించేలా చేయాలని ప్రభుత్వోద్దేశం."

వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంచేత భారతదేశంలో ఆహారోత్పత్తి బాగా పెరగలేదనీ ఇంక వర్షంమీద ఆధారపడకుండా నీటిపారుదల మూసార పరిరక్షణ కార్యక్రమాలతో ఉత్పత్తిని స్థిరంగా క్రమంగా పెంచేటందుకు కృషిచేస్తున్నదనీ ఆయన అన్నారు.

ఈ సమావేశం ఫిలిప్పయిన్సు రాజధాని మనిలాలో ఈనెల 7 వ తేదీన ప్రారంభమయింది. ఈనెల 23 వ తేదీవరకూ జరుగుతుంది

ఆయుధ పోటీ వ్యయభారం

అణ్వస్త్ర పరీక్షల దుష్ప్రభావం

లండన్, నవంబరు 10

ప్రస్తుత ప్రపంచంలో అయుధాల కోసం గంటకు సుమారు 7 కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నదని సమితి 'యునిస్కో' పత్రిక 'కొరియర్' తెలుపుతున్నది.

ఇంతవరకు ప్రపంచంలో పేల్చబడిన అణ్వస్త్రాలు వాతావరణంలో ప్రసరింపచేసిన అణు రార్థిక ధూళివల్ల కోటి 60 లక్షలమంది పిల్లలు మరణి పడమో లేక వికలాంగులు కావడమో జరుగుతుందని న్యూఢిల్లీ అమెరికన్ ఎజ్రాస రాష్ట్రపేత్త డ్వాడు లూయి పౌలింగ్ అందనా వేస్తున్నాడు.

భారత దేశంపై పాకిస్తాన్ అపనమ్మకం

అణుబాంబులు తయారు చేస్తుందనే అనుకొంటున్నట్లు పి. టి. ఐ. విలేకరి కథనం

కరాచీ, నవంబరు 11

భారతదేశం అణుబాంబును తయారు చెయ్యరాదన్న నిర్ణయాన్ని పాకిస్తాన్ అధికార్లు నమ్మరాదేదని పి టి ఐ విలేకరి వ్రాస్తున్నారు

గుంటూరులో జరిగిన అఖిలభారత కాంగ్రెసు కమిటీసేసిన తీర్మానం భారతదేశం అభిప్రాయం యెడ పాకిస్తాన్‌లో విశ్వాసం కలిగించడం లేదు అని అధికారులన్నారు.

అణురియాక్టరుపై అంతర్జాతీయ పరిశీలనకు అంగీకరించక పోవడం అనిర్ణయం బూటకమని చూపుతూం దన్నారు.

అధికార అణుబాంబు తయారు చేయవలసిందని పలుకుబడిగల పత్రికలూ, వ్యక్తులూ ప్రభుత్వంమీద వత్తిడి తెస్తున్నారనీ వారా వత్తిడి నెంతకాలం తట్టుకోగలరో చెప్పలేమనీ వారు అంటున్నారు

చైనా అణుబాంబు పేల్చినప్పుడు పాకిస్తాన్ ఏమీ వ్యాఖ్య చేయలేదనీ, ఆ వార్తను ఆయూబ్‌ఖాన్ తన నెలపరి ఉపన్యాసంలో చెప్పినప్పుడు ఉత్సాహం వినిపించిందనీ రాజకీయవేత్తలు గుర్తుచేస్తున్నారు

కెనడా తాను భారతదేశంలో నిర్మించే అణురియాక్టరు అస్త్రాల్ని సమకూరేదంకోసంకాదని హామీ పలకాలని పాకిస్తాను కెనడాను కోరినట్లు కొద్ది రోజుల క్రితం తెలిసింది

పాకిస్తాన్ ప్రభుత్వ నిర్వహణలో వున్న పాకిస్తాన్ ఆబ్జర్వేటర్ పత్రిక నేడు ఒక వార్తను ప్రకటించింది ఆ వార్తను చూడగానే దానికి అధికారుల ప్రోత్సాహం వున్నట్లు తెలుస్తూంది

గుంటూరు ఏ ఐ సి సి మీటింగు

జవహర్‌లాల్ చిత్రం దుర్వినియోగం

అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ నవంబరు 11

వ్యక్తి, వ్యాపార విషయాలలో కీర్తిశేషులు జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటాలను దుర్వినియోగ పరచకుండా అరికట్టడానికి చర్యలు తీసుకొనడానికి కేంద్ర ప్రభుత్వం అత్యున్నత స్థాయిలో నేడునిర్ణయం తీసుకున్నది

దీనిపై 1950 సెప్టెంబర్నాల (దుర్వినియోగ నిరోధం) దట్టాన్ని సవరించేదిగా ప్రభుత్వం వచ్చే పార్లమెంటు సమావేశంలో బిల్లు ప్రవేశపెట్టవచ్చునని భావిస్తున్నారు

1950 దట్టంక్రింద మహాత్మాగాంధీ పేరును వాణిజ్య విషయాలకు దుర్వినియోగం చేయడాన్ని నిషేధించాడు అయినప్పటికి కొన్ని కాలెండర్లపై మహాత్మాగాంధీ చిత్రాన్ని ముద్రించడానికి అవకాశం కల్పించింది.

వ్యవహారాలు దారుణ్రదేకపూరితంగావున్నాయి అణుబాంబులను సృష్టించి అప్రో అసియన్ దేశాలలో విశ్వాసం కలిగించాలంటూ అక్కడ నేపాల్ టూనాన్ సంహారం బర్మా లను పేర్కొన్నారు. అది పాకిస్తాన్‌కు ఆదోళన కలిగిస్తూంది.

అంతే అయుధబలంతో ఈ దేశాలను అణచివెయ్యాలనేఅర్థం భారతదేశం కైరోలో జరిగిన రెండవ తటస్థ రాజ్యాలసభలో రాజకీయ వైపల్యంపొ దింది. శాంతి వాంఛిస్తున్నదనే నటననూ, పెద్ద పెద్ద విన్యాసాలనూ ఎవ్వరూ నమ్మలేదు ఇప్పుడా ముసుగు కూడా తీసేసింది.

శేరళలో ఆహార సంక్షోభాన్ని అధిగమించడం అంత కష్టంకాదని ప్రధాని శాస్త్రి ఢిల్లీలో ఆశాభావం వ్యక్తం చేశారు

సోవియట్ పార్టీలో విమర్శ, ఆత్మవిమర్శలు

అమూలాగ్రం అమలుజరపాలని 'ప్రావ్దా' సంపాదకీయం ఉద్బోధ

మాస్కో, నవంబరు 11

సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీలో సహచర భావపూరితమైన విమర్శ ఆత్మ విమర్శలకు తగిన వాతావరణాన్ని సృష



తెండరు నోటీసు

కడవకుదురు పంచాయతీ (గుంటూరు జిల్లా)

గుంటూరు జిల్లా బాపట్ల తాలూకా కడవకుదురు పంచాయతీలో ఈ క్రింది ఉదహరించిన బిల్డింగును కట్టుటకు ది 28-11-1964 సాయంత్రము 3 గంటలకు పంచాయితీ ఆఫీసులో నీలం చేయబడిన టెండర్లు తీసుకోబడును అదే రోజు సాయంత్రం 5 గంటలకు టెండర్లు తెరువబడును ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును

పని పేరు ఆఫీసు భవనము
ఎస్టిమేటు: రు 4 400 ధరావత్తు రు 220

[సం] తోట సుబ్బారావు ప్రెసిడెంటు
కడవకుదురు పంచాయితీ 10-11-64

13-11-64 నుండి
నవరంగ్ - విజయవాడ
రోజూ 3 ఆటలు
14 శని 15 ఆదివారం
ఉదయం ఆటకూడా కలదు

'కపాళ నరక ద్వీపం'
THE SKY ABOVE THE MUD BELOW
(in colour)

14-11-64 నుండి
శ్రీ లీలామహల్ - నెల్లూరు
★
గుంటూరు - లీలామహల్ లో
2 వ వారం
ప్రదర్శింపబడు చున్నది
అందరూతప్పక చూడవలసినచిత్రం
SUVARNA

తూర్పు పాకిస్తాన్‌లో ఎన్నికల సంరంభం

ఢక్కా నవంబరు 11

తూర్పు పాకిస్తాన్‌లో ఎలక్టొరల్ కాలేజీకి జరుగుతున్న ఎన్నికలలో ఇది రెండవరోజు నేడు హ్యూస్తియా సమీపంలోని ఒక గ్రామంలో ఎన్నికల సందర్భంగా కొట్లాట ప్రారంభం కానుండగా పోలీసులు గుండ్లులేని తూటాలు కాల్చి జనాన్ని చెదరకొట్టారు

ఢక్కా శివార్లలోని మీర్‌పూర్‌లో కొన్ని పోలింగ్ బూత్‌లవద్ద ఘర్షణలు జరిగాయి ఫలితంగా 7 యూనిట్లలో ఎన్నికలు ఆపవలసి వచ్చింది

ఖుల్నా సమీపంలోని ఒక గ్రామంలో బూత్ వద్ద కాపలా వున్న ఒక పోలీసు చేతిలోని తుపాకీ ప్రమాదవశాన పేలి గుండు ఒక వోటరు జబ్బులో దూరింది ఈ సంఘటన స్థానిక ప్రజలలో ఆవేశాలను కలిగించింది.

చేతిబాంబు పేలి 24 గురికి గాయాలు

హనోయ్ (వ జర్మనీ) నవంబరు 11

వట్టిమ జర్మనీలో వీయిస్ వాడెన్‌వర్డగల హనోయ్‌లో ఒక విద్యాలయం అవస్థలంలో చేతిబాంబు పేలి 24 గురు పిల్లలు గాయపడ్డారు కొందరిపరిస్థితి ప్రమాదకరంగా వుంది.

గనికార్మికుల బిడ్డలకు విద్య

కేంద్రప్రభుత్వ పథకం

న్యూఢిల్లీ నవంబరు 11

గని కార్మికుల బిడ్డలకు విద్యా వసతి కల్పించే ఒక పథకాన్ని వర్తమాన ఆర్థిక సంవత్సరంలోనే ప్రారంభించడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది

ఈ పథకాన్ని ప్రస్తుతానికి 250 మంది విద్యార్థులకు వర్తింపజేస్తారు ఇందుకు రు 42 000 లు అర్పవుతుందని అంచనా

గని కార్మికుల సంక్షేమ సంస్థ మరొక నగోరే కార్మికులకు యీ సంస్థ రు 32 లు గృహ నిర్మాణ పథకాన్ని రూపొందించింది ప్రణాళిక నిర్మాణ సామాగ్రి యిస్తుంది.

నెల్లూరులో సభలపై నిషేధం

నెల్లూరు, నవంబరు 11

అనుమతి లేకుండా సభలు ప్రదర్శనలు ఉరేగింపులు జరపరాదని నిషేధిస్తూ పోలీస్ చట్టం 30 (11) వ సెక్షన్ క్రింద అధికారులు నేడిక్కడ ఉత్తర్వు జారీచేశారు.

ప్రభుత్వ ఆహార విధానానికి నిరసనగా రేపు హర్తాల్ ఊరేగింపు జరపాలని ప్రతిపక్ష పార్టీలు ప్రకటించినందున ఈ ఉత్తర్వు జారీ చేశారు

ఈ పథకంక్రింద స్వంతంగా యిండ్లు నిర్మించుకొనే కార్మికులకు యీ సంస్థ రు 32 లు గృహ నిర్మాణ పథకాన్ని రూపొందించింది ప్రణాళిక నిర్మాణ సామాగ్రి యిస్తుంది.